# సూర్య
www.suryaa.com


## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 10 | అక్టోబర్ | 2024 | పేజీలు : 18




## సరస్వతి మాతగా శ్రీ భద్రకాళి అమ్మవారు






# సద్దులకు సిద్ధం



### నేడు సద్దుల బతుకమ్మ

### నేటి వేడుకకు బతుకమ్మ ప్రాంగణాలు ముస్తాబు

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో పర్యవేక్షణ

### పూల కొనుగోలుదారులతో రోడ్లన్నీ రద్దీ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 09: సద్దుల బతకమ్మ వేడుకల ఏర్పాట్లకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సిద్ధం చేశారు. సద్దుల బతుకమ్మ వేడుకలను గురువారం నిర్వహించేందుకు అధికారులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సద్దుల బతుకమ్మ జరుపుకునే ప్రాంగణాలు, ఆలయ ప్రాంగణాలను మిగతా 2లో..










# సద్దులకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి..

అధికారులు ముస్తాబు చేశారు. మున్సిపాలిటీ పరిధితో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో ప్రాంగణాలు సిద్ధం చేశారు. జలాశయాలు, దేవాలయాలు, పలు కూడళ్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ లను నీటిలో వదిలే సమయంలో ఇబ్బందులు చోటు చేసుకోకుండా బృందాలను జలాశయాల వద్ద ఏర్పాటు చేశారు. సద్దుల బతుకమ్మ పండుగను కనుల పండువగా జరుపుకునేందుకు ప్రభుత్వ శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రధానంగా మున్సిపల్, గ్రామ పంచాయతీల్లో రంగు రంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో ప్రాంగణాలను ముస్తాబు చేశారు.

### సందడే... సందడి...

తెలంగాణలో ప్రధాన పండుగలు సద్దుల బతుకమ్మ, దసరా ఏడాదంతా ఈ పండుగల కోసమే ప్రజలు ఎదురుచూస్తుంటారు. ఈ పండుగలకు కొత్త బట్టలు కొనుగోలు చేయడం అనవాయితీ. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నగర వాసులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు దస్తులు, పండుగల సామాగ్రిని కొనుగోలు చేస్తుంటారు. దీంతో ప్రధాన కూడళ్లు, సముదాయాలు కిట కిటలాడుతున్నాయి. మరో వైపు బతుకమ్మ కు అవసరమైన పూల విక్రయాలు జోరుగా సాగాయి.



### పూల ధరలకు రెక్కలు...

సద్దుల బతుకమ్మ విజయదశమి నేపథ్యంలో పూలు, గుమ్మడికాయ ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. కొనుగోలు దారుల బలహీనతలను ఆసరాగా చేసుకొని వ్యాపారులు ధరలను అమాంతం పెంచేశారు. ధరల పైనే కాకుండా వ్యాపారులపై కూడా నియంత్రణ లేకపోవడం తో కొనుగోలు దారులు నష్టపోవాల్సి వస్తుందనే వ్యాఖ్యలు వ్యక్తం అయినాయి. విధిలేని పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పినంత చెల్లించి కావాల్సినవి కొనుగోలు చేయాల్సి వస్తోందని వాపోయారు.

# నిర్మాణ పనుల్లో నిర్దేశిత ప్రమాణాలు పాటించాలి



### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### ఇంజనీరింగ్ పనుల బిల్లుల చెల్లింపుకై క్షేత్రస్థాయి పరిశీలనలు

### ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలకు పెనాల్టీ విధించాలని ఆదేశం

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 09, మేజర్ న్యూస్: ఇంజనీరింగ్ సంబంధిత నిర్మాణ పనుల్లో నిర్దేశిత ప్రమాణాలు పాటించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం అభివృద్ధి పనులు పూర్తయి బిల్లుల చెల్లింపు కోసం సిద్ధంగా ఉన్న వివిధ అభివృద్ధి పనులను కమీషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ పరిధిలోనిహంటర్ రోడ్ లోని దుర్గ దేవి కాలనీ, ప్రశాంత నగర్ కాలనీ, ఫేజ్-3 లోటస్ కాలనీ, వంగాపహాడ్ లోని కమ్యూనిటీ హాల్, యాదవ నగర్ ప్రాంతం లో నిర్మిత రోడ్ ను కొలతలు వేసి పరిశీలించారు.వంగపహాడ్ లో నిర్మించిన ఎస్ సి కమ్యూనిటీ హాల్ పెయింటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వరంగల్ ప్రాంతం లో స్థంభంపల్లి, గాడిపెల్లి, నక్కలపెల్లి, శంభునీపేట్, రంగశాయి పేట్ ప్రాంతాల్లో పర్యటించి కొలతలు వేసి డ్రైన్ లు సి సి రోడ్ ల పొడవు వెడల్పు తో పాటు నాణ్యతను ఎం బి బుక్ తో సరిపోల్చి పరిశీలించారు. అనంతరం హంటర్ రోడ్ ప్రాంతం



లో పర్యటించి వివిధ దుకాణాల ట్రేడ్ లైసెన్సు లను తనిఖీ చేసిన కమీషనర్ ట్రేడ్ లైసెన్స్ లు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న మారుతి సుజుకి షో రూం, టైల్స్ దుకాణం తో పాటు పెట్రోల్ బంక్ వారికి పెనాల్టీ లు విధించాలని ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ ఈ రాజయ్య ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ ఇన్చార్జ్ ఈ ఈ సంతోష్ బాబు డి ఈ లు అజ్మీరా శ్రీకాంత్ రవి కిరణ్ శానిటరీ సూపర్ వైజర్లు భాస్కర్ నరేందర్ ఏ ఈ లు రాగి శ్రీకాంత్ మేనక శానిటరీ ఇన్స్పెక్టర్ భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు



## సరస్వతి మాతగా శ్రీ భద్రకాళి అమ్మవారు



హనుమకొండ, అక్టోబర్ 09, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి అమ్మ వారు బుధవారం సరస్వతి మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వరంగల్ నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవ స్థానంలో దేవి శరన్నవ రాత్రులు బుధవారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తించిన అనంతరం దేవాలయ అర్చకులు అమ్మ వారిని సరస్వతి మాతగా అలంకరించి అంగీకార ప్రార్థన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని సరస్వతి మాతగా లంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో

## బతుకమ్మ సందడి



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 09, మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకున్నారు. బతుకమ్మ నవరాత్రులను పురస్కరించుకొని మహిళా పోలీస్ సిబ్బంది అధికారులు మరియు కుటుంబం సభ్యులు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా కలిసి వచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఉత్తమ బతుకమ్మ తయారు చేసిన భరోసా సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బహుమతి అందజేశారు.



# జూవైనల్ హోమ్ ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 9,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని జూవైనల్ హోమ్, ఇందిరానగర్, హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడి సెంటర్, ఏబిసి సెంటర్లను బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూవైనల్ హోమ్,లో ఉన్న అనాథ పిల్లలు,ఇంటినుండి పారిపోయినవారు, మాదక ద్రవ్యాలకు బానిసలైన పిల్లలు, చిన్న చిన్న కేసులలో ఉన్న బాల నేరస్తులు (11) మంది పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు.హోమ్ నుండి బయటకు వెళ్లిన తర్వాత సమాజంలో ఎలా ఉండాలి అనే విషయంపై పిల్లలకు అన్ని విధాల చైతన్యపరిచి, వృత్తివిద్య కోర్సులలో శిక్షణ ఇవ్వాలని సూపర్డెంట్ కృష్ణవేణి, సునీల్ బాబును ఆదేశించారు.మున్సిపల్ పరిధి శనిగపురం ఒకటవ వార్డులో ఉన్న (ఏబిసి) ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్, సందర్శించి వివరాలు అడిగితెలుసుకున్నారు.ఇందిరానగర్ లోని హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ కార్యక్రమం పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని ఆదేశించారు, శ్యామ్, మ్యామ్ పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడి, ఆశ, ఏఎన్ఎం, ఆరోగ్య సిబ్బంది కలిసి కార్యక్రమాలు నిర్వహించాలని



తెలిపారు.ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రవీందర్, సునీల్ బాబు, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## గుడుంబా తయారీ కేంద్రాలపై పోలీస్ ,ఎక్సైజ్ అధికారుల దాడి

**బెల్లం పానకం ధ్వంసం ఇద్దరిపై కేసు నమోదు**



గణపురం అక్టోబర్ 09 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బసవరాజు పల్లి గ్రామంలో గుడుంబా కేంద్రాలపై గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఎక్సైజ్ శాఖ ఎస్ ఐ లింగాగౌడ్ లో ఆధ్వర్యంలో బుధవారం దాడి చేశారు. బస్వరాజు పల్లి గ్రామంలోని గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి బస్వరాజు పల్లి గ్రామానికి చెందిన బానోతులక్ష్మి వద్ద 10 లీటర్ల గుడుంబా అదేవిధంగా గుగులోతు వసంత వద్ద పది లీటర్ల గుడుంబా, 500 లీటర్ల గుడుంబా తయారీ పానకం పట్టుకొని గుడుంబా తయారీ పానకాన్ని ధ్వంసం చేసి గుడుంబా ను సీజ్ చేసి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా గుడుంబా తయారు చేసినా విక్రయించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోప్యంగా ఉంటాయని పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రొబిషనరీ ఎస్ఐలు ఎక్సైజ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేతాజీ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



గణపురం అక్టోబర్ 09 మేజర్ న్యూస్ సూర్య:మైలారం గ్రామ నేతాజీ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. సంఘంఅధ్యక్షులుగా పబ్బ ప్రశాంత్ గౌడ్ ఉపాధ్యక్షులు గొండ అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి బండ్ల బిక్షపతి సహాయ కార్యదర్శి ముత్యాల అఖిల్ కోశాధికారి చిలుక రాజకుమార్ కార్యవర్గ సభ్యులు పెద్దోజు భార్గవాచారి మేడిద హరీష్ కండే సదయ్య గోపరాజు అఖిల్ భూక్య దేవేందర్ దేశిని అజయ్ ముఖ్య సలహాదారులు గా బైరాగాని కుమారస్వామి గౌడ్ గొండ రాజసమ్మయ్య గోవిందం వెంకటరమణ కండె రవి ముత్యాల రాజయ్య తదితరులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో భూక్య సమ్మయ్య పబ్బ నరేష్ అనుముల రవీందర్ ముత్యాల సంపత్ పి సుమన్ నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో శ్రీ సరస్వతీదేవిగా దర్శనం

### శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు అందుకున్న అమ్మవారు

నెక్కొండ అక్టోబర్ 9: నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో బుధవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. నవరాత్రి ఉత్సవాలలో ఏడవ రోజున మూలా నక్షత్ర యుక్త సప్తమి తిథి పర్వది నాన సకల విద్య జూలను ప్రసాదించే శ్రీ మహా సరస్వతి అమ్మవారిగా భక్తులు కొలిచినట్లు ఆలయ అర్చకులు బీవీఎన్ శాస్త్రి తెలిపారు. జ్ఞాన ప్రధాయిని గా, వాగ్దేవతగా, చతుషష్టి కలలకు అధిష్టాన దేవతగా బ్రహ్మ విష్ణు శివాత్మిక స్వరూపిణిగా నవరాత్రి ఉత్సవాలలో సరస్వతి అమ్మవారి ,పూజ దర్శనం ఎంతో ఫలదాయకమని వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి పూజాదికాల సందర్భంగా తెలిపారు. విద్య ,ఉద్యోగ, స్వయం ఉపాధి, వృత్తి








వ్యాపారములలో ,వాణిజ్య వ్యవహారాలలో సర్వతో ముఖాభివృద్ధికి శరన్నవ రాత్రి ఉత్సవాలలో శ్రీ మహాసరస్వతి అలంకారంలో నిర్వహించిన అమ్మవారి పూజలో పాల్గొని శుభ ఫలితాలు పొందుతున్నారన్నారు. ఆబాల గోపాలం పూజలలో పాల్గొన్నారు. ముఖ్యంగా చిన్నారులు ,విద్యార్థులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచి సరస్వతి అమ్మవారికి పెన్నుల మాలలు వేసి పుస్తక ప్రసాదం సమర్పించారు. మహిళా భక్తులు నిత్య పూజలో సరస్వతి అమ్మవారికి కుంకుమార్చన చేశారు.ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో సాగిన నిత్య పూజలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్ రావు,న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్ మానస, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి రుక్మిణి, కొమ్ము రాజేందర్ అర్చన, దాసరి శ్రీనివాస్ స్రవంతి దంపతులు, మానస రమేష్, భవాని మాలధారులు దుగ్యాల నిఖిల్, అయిల ఆదిత్య, గుండం ప్రశాంత్, విగ్రహ దాతలు మార్త రాజు రజిత, , శ్రీ రామలింగేశ్వర సేవా సమితి సభ్యులు అయిల సరస్వతి విజయ్, కళ్యాణి, అనిత,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిన వయోవృద్ధులు

చెన్నారావుపేట అక్టోబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్క లను వయోవృద్ధులు బుధవారం తొలగించారు. కోనాపురం- ఉప్పరపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో అక్కల్ చెడ క్రాస్ రోడ్డు వద్ద రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలు ఉండడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో వయోవృద్ధులు ముందుకు వచ్చి రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. దీంతో వారిని వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, వరంగంటి మల్లయ్య, కవి ములుక సాంబయ్య, ముత్యం సాంబయ్య, కంది నారాయణరెడ్డి, సిద్ధ కుమారస్వామి, కోరె రవి, తదితరులు పాల్గొన్నారు.



## కాలరాత్రి అలంకారం భ్రమరాంబిక దేవి అమ్మవారు




అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ (9 హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలో శ్రీ మల్లి కార్జున స్వామి దేవస్థాన ఉప దేవాలయమైన శ్రీ భ్రమరాంబిక అమ్మ వారి దేవా లయంలో శ్రీ భ్రమ రాంబిక అ మ్మవారు ఏడవరోజు కాళరాత్రి అలంకార ములో భక్తులకు దర్శన మిచ్చారు. కాళరాత్రి పూజ, నిత్యాహ్నికము, శ్రీ సూక్త పారాయ ణము, మహానైవేద్యము, నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణా .దికారి అద్దంకి నాగేశ్వర్ రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ విక్రాంత్ వినాయక జోషి అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ పాతర్లపాటి నరేష్ శర్మ నందనం మధు శర్మ పాల్గొన్నారు.

## పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా బుర్ర అజయ్ కుమార్



చెన్నారావుపేట. అక్టోబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అసో సియేట్ అధ్యక్షునిగా బుర్ర అజయ్ కుమార్ ఎన్నిక య్యారు. ఇటీవల రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో జరిగి న రాష్ట్ర శాఖ ఎన్నికల్లో చెన్నారావుపేట మండలం లోని పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన అజయ్ కుమార్ భూపాలపల్లి జిల్లా నుండి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా బుర్ర అజయ్ కుమార్ మాట్లాడుతూ నా పై ఎంతో నమ్మకంతో రాష్ట్ర శాఖలో బాధ్యతలు అప్పగించినందుకు అంతే నమ్మకంతో పిఆర్టియు టి ఎస్ సంఘ అభివృద్ధికి, ఉద్యోగ ఉపాధ్యాయల సమస్యల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. నా ఎంపికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గఫార్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిరణ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## సొసైటీ కార్యాలయంలో స్వీయ నిర్బంధంలో చెన్నారెడ్డి



చెన్నారావుపేట అక్టోబర్ 9 (సూ ర్య మేజర్ న్యూస్): చెన్నారా వుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి బుధవారం సొసైటీ కార్యాల యంలో స్వీయ నిర్బంధంలో ఉన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తూ అవినీతి, అక్రమాలు చేస్తున్నాడని జిల్లా, రాష్ట్ర సహకార కార్యాలయాల్లో ఇటీవల ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్పందించిన వరంగల్ జిల్లా సహకార అధికారి నీరజ చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలోని పత్రాలు, రికార్డుల తనిఖీకి సెప్టెంబర్ 25న అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. కాని నేటికి 15 రోజులు గడుస్తున్నా పత్రాలు, రికార్డుల తనిఖీకి అనుమతి ఉన్నా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పత్రాలు, రికార్డుల తనిఖీకి సీఈవో సహకరించడం లేదన్నారు. అందుకే సొసైటీ కార్యాలయంలో స్వీయ నిర్బంధం చేసుకున్నట్లు తెలిపారు. వెంటనే జిల్లా సహకార అధికారి స్పందించాలని లేకుంటే స్పందించే వరకు స్వీయ నిర్బంధంలోనే ఉంటానని ఆయన హెచ్చరించారు.



## సరస్వతీ దేవి రూపంలో అమ్మవారు

చెన్నారావుపేట అక్టోబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): సరస్వతీ దేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. బుధవారం మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు సరస్వతి దేవి అవతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. మొగులోజు పావని అనిల్ వరంగల్ వాస్తవ్యులు, బెజ్జంకి ఝాన్సీ రాణి, బోనాల ప్రియాంక, మంచోజు మనోజ్ కుమార్, బత్తిని శ్రీకాంత్, కాగితాల రాజేష్, గంధం తరుణ్, కర్రె సంపత్, జంగిలి ప్రవీణ్, నల్ల రాకేష్, పరికిపండ్ల చంద్రశేఖర్ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు దుర్గాదేవి అమ్మవారికి మొక్కులను సమర్పించారు.

## శ్రీ సిద్దేశ్వర ఆలయంలో సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు



చెన్నారావుపేట అక్టోబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): సరస్వతి దేవి అవతారంలో దుర్గాదేవి అమ్మవారు దర్శనమిచ్చారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో దుర్గాదేవి అమ్మవారిని దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, గణేష్ శాస్త్రి, సాయి శాస్త్రిలు సరస్వతి దేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు దుర్గాదేవి అమ్మవారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు.

## క్రీడల పై మక్కువతో గురుకుల పాఠశాల పిఇటిగా సెలెక్ట్ అయిన డాక్టర్ సముద్రాల సోమనర్సయ్య



జఫర్ గడ్, అక్టోబర్ 9 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన సముద్రాల సోమ నరయ్య చిన్నప్పటి నుండి క్రీడల పై ఎంతో మక్కువ తో, ఎంతో ఇష్టంతో క్రీడలు ఆడేవారు. ఆటలు అంటే ఎంతో ఇష్టం ఉండడంతో అతని యొక్క గురువు డాక్టర్ వై కళ్యాణ్ కుమార్ ఫిజికల్ డైరెక్టర్ సూచన మేరకు అతని యొక్క మార్గదర్శాలలో నడుస్తూ గురువు యొక్క సూచన మేరకు బీపీఇడి, ఎంపి ఇడి ,పీహెచ్డీ కూడా కంప్లీట్ చేశాడు.ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు స్థానిక పాఠశాలలో చదివినాడు, ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల జఫర్గడ్ లో చదివాడు, డిగ్రీ సీకేఎం ఆరట్స్ సైన్స్ కాలేజ్ వరంగల్ లో, బీపీఈడీ ప్రభుత్వ వ్యాయామ కళాశాల (ఎక్కఉ) హైదరాబాద్ లో, ఎంపీఈడి ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి(డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో) కాకతీయ యూనివర్సిటీలో, అదేవిధంగా ఏపీ సెట్ 2012లో క్వాలిఫై అయినాడు. 2017 లో రాసిన గురుకుల ఎగ్జామ్ కోర్టు కేసుల వలన ఎన్ని సంవత్సరాల తర్వాత రిజల్ట్ ఇచ్చారు అందులో సెలెక్ట్ అయినందుకు హర్షం వ్యక్తం చేశారు. గురుకుల ఫీఇటి గా వచ్చినందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ అతని గురువైన డాక్టర్ కళ్యాణ్ కు పీహెచ్డీ అడ్వైజర్ అయినటువంటి ప్రొఫెసర్ రమేష్ రెడ్డి కి గురువులందరికీ తల్లిదండ్రులకు స్నేహితులకు ధన్యవాదాలు తెలియజేసుకున్నాడు. క్రీడలపై మక్కువతో వ్యాయామ ఉపాధ్యాయుడిగా సెలెక్ట్ అయిన సోమ నరసయ్య ను గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



చెన్నారావుపేట అక్టోబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): మృతుల కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. జోజిపేట నారాయణ తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంద్ర విజయరాణి బాల జోజి తండ్రి కొండవీటి శౌరయ్య, కోనాపురం గ్రామానికి చెందిన ఉప్పుల సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాలను ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే మృతుల చిత్రపటాల వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల నాయకులు బాల్నె వెంకన్న, మాజీ జడ్పిటిసి బానోతు పత్తి నాయక్, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కుండె మల్లయ్య, మాజీ ఎంపీపీ జక్క అశోక్, సర్పంచుల ఫోరం మాజీ మండల కార్యదర్శి అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, సాదు నర్సింగరావు, నర్మెట్ట సాంబయ్య, మూడు రమేష్, సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్, కోనాపురం మాజీ ఎంపిటిసి గుండాల మహేందర్, పున్నం నరసయ్య, బానాపురం రాజేందర్, గుజ్జుల బాబురావు, వెల్దె సారంగం, పసునూటి నవీన్, ఉప్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

నర్సంపేట అక్టోబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య): బంజారాల సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు 900 కోట్ల రూపాయలతో నగరా పేరుతో మహారాష్ట్రలో పారాగావ్ మ్యూజియంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ శంఖుస్థాపన చేయడంతో పట్టణంలో ఆయన చిత్ర పటానికి బిజేపి నాయకులు బుధవారం పాలాభిషేకం చేశారు.ప్రొఫెసర్ ,మాజీ ఎం పీ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, జాతీయ ఎస్టీ మోర్చా సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ , రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి





శ్రీధర్, మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్,రావు పద్మ ఎర్రబెల్లి ప్రదీప్ రావు,డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కంభపాటి పుల్లారావు,బానోత్ వీరన్న,వివిధ మండలాల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు కార్యకర్తలు బంజారా సోదరీమణులు, సోదరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**రైతులకు వెన్నంటి ఉంటుంది కాంగ్రెస్ ప్రభుత్వం**

**నూతన పాలకవర్గం రైతు సమస్యలను వెనువెంటనే తీర్చాలి**

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్‌గా**

**బీరం సునంద ప్రమాణ స్వీకారం**





ఆత్మకూర్ అక్టోబర్ 09, (సూర్య న్యూస్):రైతు సంక్షేమం కోరేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత దామెర ఫ్లై ఓవర్ ప్రతిమ క్యాన్సర్ హాస్పటల్ నుండి గుడెప్పాడ్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా మండలంలోని గుడేప్పాడు గ్రామానికి చెందిన బీరం సునంద సుధాకర్ రెడ్డి,వైస్ చైర్మన్ గా తంగేళ్ల పెళ్లి తిరుపతి,డైరెక్టర్లు కాడబోయిన రమేష్,పిట్టల రాజేందర్,దామెర చక్రియ,షేక్ నవీన్, శానాబోయిన రవి, ముంద్రాతి బిక్షపతి,లకిడి సుజాత,పల్లె దయాకర్,గౌరు రాజిరెడ్డి,జాడి రాజీవ్ గాంధీ, పాడి గణపతి రెడ్డి,భాను ప్రకాష్ 12 మంది డైరెక్టర్లు గా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండేది మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవని,మార్కెట్ కమిటీ రైతులకు మేలు చేయాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గం అధికారులు,రైతులతో సమన్వయంగా ముందుకు సాగి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు.పాలకమండలి విజయవంతంగా సేవలందించి రైతుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి త్వరలోనే వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు.వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి పాలకమండలి నిస్వార్థంగా కృషిచేసి మార్కెట్ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి లక్ష్యం అని తెలిపారు.ఆత్మకూరు వ్యవసాయ కమిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని, ఏ విధంగా అభివృద్ధి చేయాలి, ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం అభివృద్ధి చేసుకుందామన్నారు.ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల లోపు ఉన్న రుణమాఫీని అమలుచేసి తీరుతామని, బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు.నూతన మార్కెట్ పాలకవర్గ సభ్యులు రైతుల కోసం కృషి చేయాలని, ప్రభుత్వం నుండి మార్కెట్ కమిటీకి నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదన్నారు.రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రైతు బీమా, రైతు భరోసా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా సేవలు పొందడానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందజేయడం జరుగుతుందని అన్నారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ వారికి ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు.దారిద్ర రేఖకు దిగువ ఉన్న వారిని అభివృద్ధి చేసేందుకు వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా కృషి చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆర్థిక క్రమశిక్షణతో, ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలలో ప్రాధాన్యత క్రమంలో భాగంగా ఒక్కొక్కటి అమలు చేస్తూ,ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్క రైతుకి రైతు రుణమాఫీ చేస్తామని, అర్హులైన ప్రతి పేదలకి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందజేస్తామని తెలిపారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ప్రజా సమస్యలు తీరుస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశాడని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తగిన రీతిలో గౌరవం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మటి సాంబయ్య, వ్యవసాయ శాఖ పీడి అనురాధ,ఎమ్మార్వోలు జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మూడు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కొలువుల జాతర

**డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలు**

**జెండా ఊపి బస్సులను ప్రారంభించిన**

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ ప్రతినిధి అక్టోబర్9 మేజర్ న్యూస్(సూర్య): డిఎస్సీ -2024లో ఎంపికైన అభ్యర్థులకు మధ్యహ్నాం ఎల్బీ స్టేడియంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించే సభలో పాల్గొనుటకు గాను జిల్లాలోని డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులను తరలిస్తున్న ఆరు టిజి ఆర్టీసీ బస్సులను కలెక్టరేట్ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 263 మంది డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరిగే సభకు హాజరై తిరిగి సురక్షితంగా చేరుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ప్రతి టీజీ ఆర్టీసీ బస్సులో మండల విద్యా శాఖ అధికారి పర్యవేక్షణలో ఏఎన్ ఎం,పోలీస్, డ్రైవర్,సి ఆర్ పి సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్,జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి,జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్,తహసీల్దార్ ఇక్బాల్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**ధాన్యం కోనుగోలు లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**ఏ ఒక్క రైతు నష్టపోకూడదు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి అక్టోబర్9 మేజర్ న్యూస్(సూర్య): జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం లో బుధవారంవ్యవసాయ శాఖ అధికారి అనురాధ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న ధాన్యం ఎలా గుర్తించాలి.అనే దాని పైన అగ్రికల్చర్ యూనివర్సిటీ సైంటిస్టులు డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ వెంకన్న లతోసంబంధిత శాఖల అధికారులు ,ఏవోలు ఏఈఓ లతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదరపు కలెక్టర్ జి సంధ్యారాణి,డిఆర్డిఓ కౌసల్య దేవి, డిఎంఓ సురేఖ,డిసిఓ నీరజ, డిసిఎస్ఓ ఉమారాణి,డిఎంసివిల్ సప్లై సంధ్యారాణి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు జిల్లాలో 203 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో సన్న రకం, దొడ్డు రకం వడ్లను రెండు రకాల వడ్లను నిల్వ చేసేందుకు వేరువేరు కౌంటర్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని స్వీకరించడం జరుగుతున్నందున ధాన్యాన్ని గుర్తించడంలో నాణ్యత ప్రమాణాలు పాటించే దిశలో నైపుణ్యం కలిగిన అగ్రికల్చర్ యూనివర్సిటీ సైంటిస్ట్ లచే ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పలు సందేహాలను నివృత్తి చేసుకోవాలని,వారి సూచనలు సలహాలు సంబంధిత ఏవోలు ఏఈవోలు పాటించవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రైతులు నష్టపోకుండా చూడవల సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని,ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రస్తుతఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రైతులు పండించిన పంటను జిల్లాలోని వివిధ మండల స్థాయి వ్యవసాయ అధికారులుక్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదికలు సమర్పించాలని అన్నారు.వారు ఇచ్చిన నివేదికల ద్వారా ఏఏ మండలాలలో పంట ముందుగా కోతకు వస్తుందో గుర్తించి ఆయా మండలాల్లో ముందస్తు గా ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముందస్తు కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అనివార్య కారణాల వలన రైతులకు ఇబ్బందులూ ఎదురైనట్లు గమనించనట్లు అయితే వాటిని పరిష్కరించి మిగతా కేంద్రాలలో జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సన్న రకం దొడ్డు రకం ధాన్యం పండించిన రైతుల వివరాలు ముందస్తు గా సేకరించాలని,ధాన్యం సేకరణలో తాలు,మాయిచ్చార్ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్నట్లు ఐతే మిల్లులకు తరలించి క్రమంలో గన్ని బ్యాగ్ లపై ఒక్కొక్క గన్ని బ్యాగ్ పైన ఆయా కొనుగోలు కేద్రం, రైతుల గుర్తింపు నెంబర్లతో పకడ్బందీ గా కొనుగోలు



కేంద్రాలకు ధాన్యం సేకరణ జరుగుతుందని, ఏదైనా సమస్య ఉత్పన్నమైనట్లూ ఐతేఆయొక్క సమస్యను ఏ కొనుగోలు కేంద్రంలో జరిగిందని తెలుసుకొని వారి పైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుం దని జిల్లా కలెక్టర్ సంబంధిత , సహాయ వ్యవసా య సంచాలకులు,ఏ.ఓ,ఏ.ఇ.ఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధి శాఖల ఎ.ఓ.లు ఏ.ఇ.ఓ పాల్గొన్నారు.

# కమనీయం శ్రీనివాసుని కల్యాణ మహోత్సవం

## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి అక్టోబర్ 9(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని ఊకల్ గ్రామ శివారు బాలాజీ తండాలో స్వయంభు వెలసిన కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమైన శ్రీ శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవాన్ని గ్రామస్తులు భక్తులు బుధవారం అంగరంగ వైభవంగా వేదమంత్రోత్సరాలతో ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాన్ల యశస్వి రెడ్డి హాజరై శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు అనంతరం స్వామి వారి ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టూ ప్రక్కల గ్రామాల వారు తండోపతండాలుగా భక్తులు తరలివచ్చి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు ఈ కళ్యాణ మహోత్సవంతో గ్రామంలోని పండుగ వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ వెంకటేశుని ఆశీస్సులతో తాను ఎమ్మెల్యే గా గెలుపొందనన్నారు స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానన్నారు నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ శ్రీనివాసుని వేడుకున్నట్లు ఆమె తెలిపారు ఈ సందర్భంగా మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో



ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి నాయకులు గోవర్ధన్ రెడ్డి కృష్ణారెడ్డి మహేందర్ రెడ్డి యాదగిరి నర్సయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## బంతిపూలకు భలే గిరాకీ...!

### కిలోకు రూ. 100 నుండి 120 వరకు అమ్మకాలు

### సద్దుల బతుకమ్మకు భలే డిమాండ్



చెన్నారావుపేట అక్టోబర్ 5 (సూర్య మేజర్ న్యూస్): బతుకమ్మ అంటేనే పూలు... ఈ పండుగ రోజున వాటికి ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు... ధర ఎంతైనా సరే... పూలు కొనాల్సిందే... బతుకమ్మ పేర్చాల్సిందే... సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాల్సిందే.. ప్రస్తుతం బంతిపూలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. కిలోకు రూ. 100 నుండి రూ.120 వరకు ధర పలుకుతుంది. నేడు గురువారం సద్దుల బతుకమ్మ ఉండడంతో బంతిపూలకు మరింత డిమాండ్ పెరిగింది. మహిళలు కిలోల కొద్ది బంతిపూలను కొనుగోలు చేసి ఇళ్లకు తీసుకువెళ్లారు. తంగేడు, గునుగు పూలు గ్రామాలలో దొరకకపోవడంతో బంతిపూలకు డిమాండ్ పెరిగినట్లు పూల వ్యాపారులు తెలిపారు. కొంతమంది గ్రామాలలోని గుట్టలు, అటవీ ప్రాంతాల వైపుకు వెళ్లి తంగేడు, గునుగు, చెరువులు, కుంటలు, వాగులలో తామర పూలను సేకరించుకొని వచ్చారు.

### ఆకర్షణీయ బతుకమ్మలకు బహుమతులు



మొగుళ్ల పల్లి అక్టోబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని పోతుగల్ గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకుడు బొల్లపల్లి రాములు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎవరైతే బ తుక మ్మను అందమైన రంగురంగుల పూల తో పేర్చి, ఆకర్షణీయంగా ఉన్నట్లయితే వా రి బతుకమ్మలను గుర్తించి ప్రత్యేక బహు మతులు ప్రధానం చేస్తాం అని తెలిపారు. బతుకమ్మ ఆడే స్థలాన్ని చదును చేసి , పరిశుభ్రమైన ప్రాంతంగా మార్చామన్నారు. గ్రామంలోని మహిళలు గ్రహించి అందమైన బతుకమ్మలతో వచ్చి బహుమతి పొందాలని ఆయన కోరారు.

## బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు



కాశిబుగ్గ 09 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల ఏర్పాట్లపై చిన్న వడ్డేపల్లి చెరువు( పద్మా నగర్ ) ప్రాంతంలో జరుగుతున్న పనులు పర్యవేక్షించిన దసరా ఉత్సవ సమితి కమిటీ సభ్యులు ఇంకా బతుకమ్మ ఉత్సవాలకు,దసరా ఉత్సవాలకు కావాల్సిన పనుల గురించి ఉన్నతాధికారులకు తెలియజేసి బతుకమ్మ దసరా ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా లైటింగ్, సౌండ్ సిస్టం, చెత్తాచెదారం లేకుండా మంచినీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను కోరినారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు ధూపం సంపత్ కుమార్,20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, కన్వీనర్ బయ్య స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లపల్లి రాజకుమార్, ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, రాచర్ల శ్రీనివాస్, ఓం ప్రకాష్ కొలారియా,మార్త ఆంజనేయులు,గోరంటల మనోహర్, చిలువేరు థామస్, సింగం చంద్రశేఖర్,గుర్రపు సత్యనారాయణ,తోట బాలరాజు,పెండ్యాల సోను,తదితరులు పాల్గొన్నారు.

## పంగిడిపల్లి గ్రామంలో ప్రజా గ్రంథాలయం ఏర్పాటు

### ప్రజా గ్రంథాలయంతో నా జన్మ ధన్యమైంది : ప్రభుత్వ ఉపాధ్యాయుడు రమేష్



కమలాపూర్ అక్టోబర్ 9 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో బుధవారం ప్రభుత్వ ఉపాధ్యాయులు దహగం రమేష్ ప్రజా గ్రంథాలయం ఏర్పాటు చేశారు. ఇందులో విజ్ఞానం పంచే పుస్తకాలు, పిల్లలకు సంబంధించిన ఇంగ్లీష్ గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్, నీతి కథలు పుస్తకాలను అమర్చడం జరిగిందన్నారు. తాను గతంలో పంగిడిపల్లి గ్రామంలో విద్యా బోధనలు చేసిన గ్రామంలో గ్రంథాలయం లేదనే ఒక లోటు ఉండేదని ఇప్పుడు గ్రంథాలయం ఏర్పాటుతో మనసు తృప్తిగా ఉందన్నారు. గ్రంథాలయం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులు దహగం రమేష్ నీ గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. గ్రంథాలయం గ్రామ పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ గ్రంథాలయాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి గ్రామస్తులమంతా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామం మాజీ ఉపసర్పంచ్ బెజ్జంకి రాజు, తిప్పారపు యుగేందర్, రాజు, బస్వాటి శ్యామ్, పుల్ల నరసయ్య, ఎండి అఫీజ్ పాషా, ఎండి అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## 11న నెక్కొండలో చండీ హోమం

నెక్కొండ అక్టోబర్ 9: నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈ నెల11న శుక్రవారం విశేష చండీ హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు బి వి ఎన్ శాస్త్రి తెలిపారు. శుక్రవారం మహర్నవమి పర్వదినాన నవార్ణదీక్ష ఉపాసకులు, వరంగల్ కు చెందిన వేద పండితులు ప్రదీప్ శర్మ, ఆదిత్య శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడునన్నారు. ఆసక్తి కలిగిన భక్తులు అర్చకులను సంప్రదించాలని వేద జ్యోతిష పండితులు శ్రవణ్ శాస్త్రి కోరారు. విశేష మహిమాన్వితమైన చండీహోమ కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యక్షంగా తిలకించి అమ్మవారి కృపా కటాక్షాలు పొందాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఉప్పరపల్లిలో ఎనమిది మందికి ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువులు

### శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు, ఉద్యోగులు, వ్యాపార, వ్యవసాయదారులు

### ఈ ఘనత రాష్ట్రానికే ఆదర్శం... గ్రామ ప్రభుత్వ ఉపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్





చెన్నారావుపేట అక్టోబర్ 9 సూర్య మేజర్ న్యూస్: మంగళవారం విడుదల చేసిన ఉపాధ్యాయ నియామకాలలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన 8 మంది ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువులను సాధించారు. మేరుగు హరి (136), కోన్ రెడ్డి సమత(8), బొమ్మెర సతీష్(303), పల్లకొండ శిల్ప(212), కుక్కల శ్రుతి(22), పులిశేరు మహేష్(240), సంగెం కార్తీక్(83), బోదే దివ్య(34) ర్యాంక్ లు సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువులను సాధించారు. మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువు సాధించడం ఆనందంగా ఉందని, ఉద్యోగాలు వచ్చిన ఉద్యోగుల కుటుంబాల స్థితిగతులను, గ్రామంలోని పలువురు కొనియాడారు.

ఈ సందర్భంగా గ్రామంలోని ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయదారుల సంఘం సమాహ ప్రతినిధి పులి దేవేందర్ ముదిరాజ్ తో పాటు పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి వీరి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని వీరిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించి కన్న తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని గ్రామ పెద్దలు బొబ్బాల మహేందర్, కోన్‌రెడ్డి మల్లారెడ్డి, మాటూరి కొమురయ్య, రవికిరణ్, మాడుగుల కుమార్, ఎండి షరీఫ్, రాజు, బాబు, భిక్ష పతితో పాటు గ్రామస్తులు, గ్రూప్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**వంద శాతం పన్నులు వసూలు చేయాలి**

**ఎల్ఆర్ఎస్,దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి**

**ఏబిసి, సెంటర్ కార్యకలాపాలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆక్టోబర్ 9,మేజర్ న్యూస్(సూర్య): మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లా లోని పురపాలక సంఘాల పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా



పరిధిలోని నాలుగు మున్సిపల్ పరిధిలలో జరుగుతున్న, అంతర్గత అభివృద్ధి పనులు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, డివైడర్స్, మున్సిపల్ కార్యాలయ భవనాలు, తదితర పనులు వెంటనే పూర్తి చేయాలని, ఏబిసి సెంటర్ పరిధిలలో క్లినిక్లను నిర్వహించాలని,ఎల్ ఆర్ ఎస్, ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల ను మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవెన్యూ, ప్రత్యేక బృందాలు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. ఇంటి పన్ను, ట్రెండ్ లైసెన్స్ , వాణిజ్యపు పన్ను, తదితర మార్గాల ద్వారా వచ్చే పన్నులను వంద శాతం వసూలు చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల సిబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ మున్సిపల్ కమిషనర్లు శాంతి కుమార్, రవీందర్, నరేష్ రెడ్డి, వెంకటస్వామి, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డిఈ ఉపేందర్, డిటిపిసి సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.



## సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి అక్టోబర్9 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నాడు జిల్లా మార్కెట్ అధికారి కె.సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీసీఐ ద్వార పత్తి కొనుగోలు జరుపుటకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి .సంధ్యారాణి, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ,సీసీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ అరుణ్ దేవా,జిల్లా ట్రాన్సుపోర్ట్ అధికారి జైపాల్ రెడ్డి వివిధ రైతు సంఘ నాయకులు ,కాటన్ ఛాంబర్ బాధ్యులు వీర రావు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోళ్ల విషయం లో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులని ఆదేశించారు.రైతులు పండించిన పత్తిని కొనుగోలు ప్రక్రియలో రైతుకు నష్టం జరగకుండా చూడాలని అన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలని,రైతు తను పండించిన పంట సంతృప్తి ఇచ్చేలాదిలా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు.పత్తి కొనుగోలు పారదర్శకంగా జరగాలని రైతు సంఘం నాయకులు కోరిక మేరకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అన్నారు.వివిధ రైతు సంఘం నాయకుల అభ్యర్థన మేరకు త్వరగా పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని మార్కెట్ కార్యదర్శిలు, నర్సంపేట జి.రెడ్డి నాయక్,వరంగల్ నిర్మల,వర్ధన్న పేట శ్రీనివాస్, నెక్కొండా కృష్ణ మీనన్ రావు, కౌలు రైతుల హక్కుల నాయకుడు భీరం రాములు,అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుడు మొగిలి ప్రతాపరెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ,దసరా ఉత్సవాలకు సహకరించండి

**ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి**

**రంగలీల దసరా ఉత్సవ కమిటీ**

వరంగల్ ప్రతినిధి అక్టోబర్9 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ కరీమాబాద్,ఉర్సు రంగలీల మైదనం లో జరిగే బతుకమ్మ,దసరా ఉత్సవాల కు ప్రభుత్వ అధికారులు ప్రతి రోజు పర్యవేక్షణ చేస్తు రంగలీల మైదనం లో దసరా పండుగ జరుపుటకు అన్ని విధాల సిద్ధం చేస్తున్నారని దసరా ఉత్సవ కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం లో బుధవారం నాడు తెలియజేశారు. ఈ సమావేశం లో దసరా ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఎక్కడ జరగని విదంగా రంగలీల మైదనం లో అంగరంగ వైభవంగా జరిగే దసరా పండుగ కు అటవి పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు లు అన్ని విధాల సహకారాలు అందిస్తామని హమి ఇచ్చారని తెలిపారు.జిల్లా లో ఉన్న ప్రతి నాయకులను,ముఖ్య మైన వ్యక్తులను కలిసి దసరా ఉత్సవాల కు అహ్వానించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్బంగా దసరా ఉత్సవాల కు వారు అన్ని విదాల ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ సారి బారి ఎత్తున జరిగే దసరా ఉత్సవాలు బారి ఎత్తున ఉండబోతున్నాయని నగర ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశం లో సమావేశంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు,ప్రధాన కార్యదర్శి మేడిది మధు సుదన్,కోశాధికారి మండా వెంకన్న గౌడ్,సహ కోశాధికారి వెలిది శివమూర్తి,ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనే రాంప్రసాద్, దసరా ఉత్సవ కమిటీ తదితరులు పాల్గొన్నారు.



## కోర్టు కేసులన్ని త్వరితగతిన ముగించాలి

**ధరణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వన్ భాషా షేక్**



బచ్చన్నపేట అక్టోబరు, 09.మేజర్ న్యూస్ సూర్య: కోర్ట్ కేసులన్ని త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ బచ్చన్నపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.ఆవరణను పరిశీలిస్తూ కార్యాలయాన్ని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.అనంతరం కోర్ట్ పరిధిలోని వివిధ కేసులను,ధరణి స్లాట్ బుకింగ్ ల వివరాలను అడిగితెలుసుకున్నారు.కోర్ట్ కేసులను పరిశీలిస్తూ లోకాయుక్త, భూ సంబంధిత కేసుల వివరాలను, భూ సర్వేలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న కేసులపై కలెక్టర్ ఒక్కొక్క కేసును క్షుణ్ణంగా పరిశీలిస్తూ పలు సూచనలు, సలహాలు ఇస్తూ కేసులను త్వరితగతిన ముగించాలన్నారు. ధరణి స్లాట్ లను పెండింగ్ లో ఉంచరాదని, వేగవంతంగా పరిష్కరించాలన్నారు.అనంతరం జనగామ మండలం ఓబుల కేశవాపూర్ గ్రామం లోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. హాస్పిటల్ నిర్వహణ తీరును పరిశీలించారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది పేషంట్లకు అందుబాటులో ఉండాలని వారు సూచించారు.పేషంట్లు ఎక్కువగా ఏయే ప్రాంతాలనుండి వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఓ.పి.రిజిస్టర్ ను పరిశీలిస్తూ .ఓ.పి. పెంచాలన్నారు పేషంట్ల వివరాలు పరిశీలిస్తూ పేషంట్ల పేర్లను, సెల్ నెంబర్ వంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అనంతరం జనగామ ఆర్డీఓ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. కోర్ట్ కేసులపై సమీక్షిస్తూ కోర్ట్ పరిధిలోని లోకాయుక్త, భూసమస్యలు, భూ సర్వేలపై ఉన్న అన్ని కోర్ట్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కొమురయ్య, తహశీల్దార్ మహిపాల్ రెడ్డి, ఉప తహశీల్దార్ ఫణి కిషోర్, ఆర్ ఐ మునవర్ .రెవెన్యూ, వైద్య సిబ్బంది యకన్నా తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**



ములుగు సూర్య ప్రతినిధి, అక్టోబర్ 09, మేజర్ న్యూస్: బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కేంద్రం లోని తోపుకుంట చెరువు వద్ద గురువారం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులతో కలిసిపరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ వేడుకలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోనే మహిళల పండుగనివచ్చే మహిళలకు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా ఆటపాటలతో నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జి సంపత్ రావు, ఎం పి ఓ రహీం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరం

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

జనగామ అర్బన్, అక్టోబర్ 09 ,మేజర్ న్యూస్: ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరాలు అని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు బుధవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనం ఆవరణలో టి.ఎం.జి.ఓ. ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)రోహిత్ సింగ్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హాజరయ్యారు . అందంగా అలంకరించిన బతుకమ్మ లను తిలకించి మహిళా అధికారులను, ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయంలో రంగు రంగు పూల బతుకమ్మలతో పండుగ వాతావరణం నెలకొంది . కలెక్టర్



సతీసమేతంగా బతుకమ్మ పాటలకు లయబద్ధంగా అటలాడగా.. మహిళల కేరింతలతో సభాప్రాంగణం మారుమ్రోగింది. కలెక్టర్ దంపతులు మహిళలతో బతుకమ్మ ఆట ఆడి బతుకమ్మ ఉత్సవానికి మరింత ఊపును తీసుకువచ్చారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. బతుకమ్మ ప్రథమ బహుమతిని డిఆర్డిఎ వసంత బృంద సభ్యులు అందుకున్నారు. ద్వితీయ బహుమతిని జనగామ యూ.పి.హెచ్.సి. డాక్టర్ శ్రీ తేజ బృందం అందుకోగా, తృతీయ బహుమతిని డిపిఓ స్వరూప బృందం అందుకున్నారు. కన్సోలేషన్ బహుమతులను ఎం.సి.హెచ్. హాస్పిటల్ బృందం, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ బృందం, బచ్చన్నపేట పి.హెచ్.సి. బృందం, డి.డబ్ల్యు.ఓ.



జయంతి (ఐ.సి.డి.ఎస్.) బృందం, పాలకుర్తి పి.హెచ్.సి. బృందం అందుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ కొమరయ్య, ఎస్.హెచ్.జి. మహిళలు , ఇతర శాఖల జిల్లా అధికారులు రాదాకిషన్, రవీందర్, ఏ.ఓ.మల్సూరి , వివిధ శాఖల మహిళా అధికారులు, టి.ఎన్. జి.ఓ. అధ్యక్షుడు ఖాజా షరీఫ్, సెక్రటరీ శ్రీనివాస్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

---



## ఆలయాలను మరింత అభివృద్ధి చేస్తాం

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్ ప్రతినిధి అక్టోబర్9 మేజర్ న్యూస్(సూర్య) ఆలయాలను మరింత అభివృద్ధి చేస్తామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. బుధవారంహనుమకొండ రాంనగర్ లోని క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ను వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ దసరా ఉత్సవ కమిటీ, శివాలయం ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆలయాల అభివృద్ధి కొరకు పలు సూచనలు విన్నవించారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సానుకూలంగా స్పందించి త్వరలోనే వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని అన్ని ఆలయాలను అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అటవి పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో త్వరలోనే పలు ఆలయలు అభివృద్ధి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. దసరా కమిటి సభ్యులు,భక్తులు సంతోషం వ్యక్తం చేశారు



## కాళేశ్వరం దేవాలయ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి



### పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

### మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయండి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### దేవాలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 9 మేజర్ న్యూస్: కాలేశ్వరం దేవాలయ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై బుధవారంజిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి అంచనాలు సిద్ధం చేయాలని ఐ.డి.ఓ.సి కార్యాలయంలో దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు కాళేశ్వర క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు చేసిన సలహాలు, సూచనల మేరకు దేవస్థానం అభివృద్ధికి సంబంధించి కార్యాచరణ నివేదికలను త్వరితగతిన సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గోదావరి నదిలో భక్తులు వ్యర్థాలు వేయకుండా చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే, క్షేత్రంలో వాహనదారుల నుండి టోల్ వసూలు ద్వారా వచ్చే ఆదాయంతో ఘాట్ వద్ద పారిశుద్ధ్య పనులు, స్నాన ఘట్టాలు, అస్థికల నిమజ్జనం ఘాట్ వద్ద విడిచిన బట్టలు, వ్యర్థాలు ట్రాక్టర్ ద్వారా తరలించేందుకు, పారిశుద్ధ్య కార్మికులు నియామకాలు చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. పిండప్రదానాలు భద్రపరచేందుకు ప్రత్యేకంగా లాకర్లు



ఏర్పాటు చేయాలని సూచించారు. 100 గదుల సత్రం, అన్నదాన సత్రం, యాత్రికుల సౌకర్య కేంద్రం త్వరిత గతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి వొడ్డున భక్తులు బట్టలు మార్చుకునేందుకు శాశ్వత ప్రాతిపదికన గదులు ఏర్పాటుతో పాటు షవర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సులబ్ కాంప్లెక్స్ నుండి మురుగునీరు గోదావరిలో కలువకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయ పరిసరాల్లో శివనామం వినిపించేలా మైక్ సెట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.గోదావరి వద్ద భక్తులు పరిశుభ్రత పాటించే విధంగా అవగాహన కొసం హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, సిపిఓ బాబూరావు, పంచాయతి రాజ్ ఈ ఈ దిలీప్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, దేవస్థానం ఈ ఓ మారుతి, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# గంజాయి మత్తుకు.. యువత చిత్తు..?

**బంగారు బాల్యంలో బానిసగా మారుతున్న యువత...!**



మొగుళ్ల పల్లి అక్టోబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య): పట్టుమని పది సంవత్సరాలు కూడా నిండని యువకులు, ఈ టెక్నాలజీ రంగంలో సెల్ ఫోన్ వాడుతూ అందులో వచ్చే వీడియోలకు ఆకర్షితులై బంగారు భవిష్యత్ కోసం శ్రమించాలిసిన యువకులు గంజాయి మత్తు లో పడి తెలియని ఆనందాా కోరుకుంటూ మత్తు కు బానిసలుగా మారుతున్నారు అని పలువురు విశ్లేషకులు తెలిపారు. మత్తునే ఒక ఫ్యాషన్ గా మార్చుకొని చిన్న ప్రాయంలోనే చెడు మార్గాలను అన్వేషిస్తున్నారని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో చదువుకుంటున్న పిల్లలు అక్కడ సంస్క ృతికి అలవాటు పడి అదే అలవాటును గ్రామాలకు వచ్చి పల్లెల్లో కొనసాగిస్తున్నారని అభిప్రాయాా వ్యక్తమౌతుంది. ప్రధానంగా తల్లిదండ్రులు లేని సమయంలో గానీ, సాయంకాల వేళల్లో కొంతమంది స్నేహితులతో కలిసి ఆయా గ్రామాల్లో రహస్య ప్రాంతాలకు వెళ్లి ఈ వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారని పలువురు పేర్కొన్నారు. తల్లిదండ్రులు పట్టించుకోకపోవడం, పట్టించుకున్న వారి మాట వినకపోవడం అనేటువంటిది కోకొల్లలు గా జరుగుతుందనే భావన వ్యక్తం అవుతుంది. ఒకవేళ గట్టిగా మందలిద్దం అనుకున్న ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతారో అన్న భయం తల్లిదండ్రుల్లో ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనుంచైనా యువకుల ముఖకవళికలు గమనించి తల్లిదండ్రులు వారి విషయంలో జాగ్రత్తలు వహించాలని, వారికి అవసరమైన కౌన్సిలింగ్ చేపట్టాలని, సంబంధిత డాక్టర్లను సంప్రదించాలని విశ్లేషకులు తెలిపారు. ఒకవేళ వారి పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారి బంగారు భవిష్యత్తు కానరాకుండా పోవడాా ఖాయమని పలువురు స్పష్టం చేశారు.

# బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం



శాయంపేట, అక్టోబర్ 09,( సూర్య న్యూస్) : మండలంలో శాయంపేట, మైలారం, ఆరేపల్లి గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో నేడు జరిగే బతుకమ్మ వేడుకలకు ఆట స్థలాలు ఎలాంటి అవాంతరాలు లేకుండా సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసినట్లు తాసిల్దార్ సత్య నారాయణ తెలిపారు. బతుకమ్మ ఆగడానికి వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెరువు వద్ద లైటింగ్ ఏర్పాటుతో పాటు బతుకమ్మ అని ఆట స్థలాన్ని బుల్డోజర్ తో చదువు చేయించినట్లు తెలిపారు. మహిళలంతా ప్రశాంతంగా బ్రతకమ్మ వేడుకలు ఆటపాటలతో సంబరాలు జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని మహిళలందరికీ తహసిల్దార్ సత్యనారాయణ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట కార్యదర్శి రత్నాకర్,, బాసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పాలనలో డీఎస్సీచరిత్రలో నిలిచిపోతుంది

**నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజు**



దుగ్గొండి అక్టోబర్ 9 (మేజర్ న్యూస్):ఉపాధ్యాయ నియామక ప్రక్రియ 20 24 డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించి కేవలం 3 నెలల్లోనే నియా మక పత్రాలు అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని, సీఎం రేవంత్ రెడ్డి పాలనలో 2024 డీఎస్సీ చరిత్రలో నిలిచిపోతుందని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. 2012 ముందు అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు తర్వాత సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఉపాధ్యాయ నియామక ప్రక్రియను 4 నెలల్లో పూర్తి చేస్తే దాన్ని సవాలుగా తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం 3 నెలల్లోనే 2024 డిఎస్సీ ని నిర్వహించి, నియామక పత్రాలు అందించడం గొప్ప విషయం అన్నారు ఉద్యోగ నియామకాల్లో సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధతతో పనిచేస్తున్నారని కొనియాడారు 20 24 డీఎస్సీ ని సమర్థవంతంగా నిర్వహించి 11,000 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కొల్లూరి రాజు తెలిపారు.



## చీరలు పంపిణీ చేసిన ఎర్రబెల్లి స్వర్ణ

కాశిబుగ్గ 09 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ 26వ డివిజన్ కాశిబుగ్గ లో గల శ్రీ ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని అనంతరం మాజీ కార్పొరేటర్ తత్తెర లక్ష్మణ్ ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు చీరలు పంపిణి చేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేందర్, మాజీ కార్పొరేటర్లు దండి దయాసాగర్, జన్ను రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ బాబు రావు,శంకర్,ఎల్లన్న, దాసరి రాజు,బోగా నాగరాజు మరియు నాయకులు కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అవతారంలో దుర్గ మాత



రాయపర్తి అక్టోబర్ 9 (మేజర్ న్యూస్ సూర్య) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలోని బుధవారం సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దుర్గాదేవి దర్శనమిచ్చారు ప్రత్యేకమైన వంటకాలు చేసి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని విక్టరీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపాలలో విద్యార్థులు సరస్వతి దేవి అవతారం లో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు లు చేసి వారి యొక్క పుస్తకాలను అమ్మవారి ముందు ఉంచి చదువులో బాగా రాణించాలని అమ్మవారి ని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు గిరుక రుత్విక కూస తన స్విక శ్రీ కృత్ రెడ్డి గుండ్లపల్లి లక్కీ చెర్రీ క్యూటీ బబ్బి గాదే సత్తమ్మతదితరులు పాల్గొన్నారు

## పది లీటర్ల గుడుంబా పట్టివేత



టేకుమట్ల అక్టోబర్ 09 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో ఐదు లీటర్ల గుడుంబా పట్టుకున్నట్లు ఎస్సై గోగి కారి ప్రసాద్ తెలిపారు. భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కరే ఆదేశాల మేరకు మండలంలోని వెలిశాల గ్రామంలో ఆకస్మిక దాడులు నిర్వహించగా అందె నరసమ్మ అనే మహిళ వద్ద ఐదు లీటర్ల గుడుంబా, అచ్చే లక్ష్మి ఇంట్లో దాడులు నిర్వహించగా ఐదు లీటర్ల గుడుంబా లభించిందని, అట్టి పది లీటర్ల గుడుంబాను పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపారు.

## గుడుంబా అమ్మినందుకు రూ.30 వేల రూపాయల జరిమానా

## ఎక్సైజ్ సీఐ వి చంద్రమోహన్



వేలేరు అక్టోబర్ 09 సూర్య న్యూస్: వేలేరు మండలం లోని వావిలాల కుంట తండాకు చెందిన గుగులో తు లింగం అనే వ్యక్తి కి గుడుంబా అమ్మినందుకుస్థానిక ఎమ్మార్వో కోమి రూ.30 వేల రూపాయల జరిమానా విధించారు.గతంలో గుడుంబా అమ్మకాలు ఆపేస్తామని , గుడుంబా అమ్మకాలు చేసినట్టు అయితే మేము ఆరు నెలలు జైలు శిక్ష లేదా తగిన జరిమానా కడతాం అని చెప్పి స్థానిక ఎమ్మార్వో ఎదుట వీరు బైండోవర్ కావడం జరిగింది. గుడుంబా అమ్మకాలు జరుపుతూ వావిలకుంట తండాకు చెందినటువంటి గుగులోతు లింగం కాజీపేట ఎక్సైజ్ సిబ్బందికి పట్టు పడడంతో కేసు నమోదు చేసి స్థానిక ఎమ్మార్వో ఎదుట పర్చడం తో ఈ జరిమానా విధించినట్టు ఎక్సైజ్ సి.ఐ చంద్రమోహన్ తెలిపారు.

# భద్రకాళి సన్నిధిలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వరంగల్ లీగల్: అక్టోబర్ 9: మేజర్ న్యూస్ (సూర్య) శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవముల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అమ్మ సన్నిధిలో ఈనెల 3 నుండి జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా బుధవారం కళాకారుల సంగీత, నృత్యాలతో ఆహుతులను ఆద్యంతం అలరించారు. మూలా నక్షత్రం, సరస్వతి అలంకారముతో దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారిని భక్తులు తండోప తండాలుగా దర్శించుకుని, ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలను కనుల విందుగా వీక్షించారు. బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాల్లో తొలుత హనుమకొండ కు చెందిన పులిగిల్ల వైష్ణవి, జాహ్నవి ల కర్ణాటక సంగీతం, అమ్మవారి సంకీర్తనలతో ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమానికి వయోలిన్ సహకారాన్ని టి చిన్ని కృష్ణ అందించగా, ఓని విజయలక్ష్మి మృదంగ సహకారం అందించారు. అనంతరం వాయుపుత్ర మ్యూజిక్ అకాడమీ కుంట రాజు బృందం, హనుమకొండ కు చెందిన వాగేశ్వరి సంగీత శిక్షణాలయం చిగురు మాలతి బృందం కర్ణాటక సంగీతంతో అమ్మవారి సంకీర్తనలతో అలరించగా, నిజామాబాద్ కు చెందిన వేదాంతం సీతారామమూర్తి భాగవతార్ శశిరేఖ పరిణయం హరికథను వినిపించారు. అనంతరం కాజీపేట సిద్దార్థ నగర్ కు చెందిన సంగీత విద్వాంసులు బి





విజయలక్ష్మి బృందం కర్ణాటక సంగీతాన్ని, అమ్మవారి సంకీర్తనలను వీనుల విందుగా ఆలపించి ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమానికి మృదంగ విద్వాంసులు బి శేషగిరి మృదంగ సహకారం అందించారు. అలాగే హనుమకొండ కు చెందిన సుస్వర మ్యూజిక్ అకాడమీ జియావుద్దీన్ బృందం కర్ణాటక సంగీతాన్ని అమ్మవారి సంకీర్తనలను ఆలపించగా, వరంగల్ కు చెందిన భువన కృతి నృత్య కళాక్షేత్రం పి శృతి పాశికంటి కళ్యాణి బృందం, అలాగే నృత్యభారత్ కళా ఫౌండేషన్ కు చెందిన అప్పం చందన కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకున్నారు. అనంతరం వరంగల్ కు చెందిన ఎన్సిఎన్ కళాక్షేత్రం కె వెంకటేశ్వర్లు బృందం, అలాగే వరంగల్ కు చెందిన శ్రీకృష్ణ మ్యూజిక్ డాన్స్ స్కూలు అధ్యాపకురాలు కొంపల్లి భ్రమరాంబ బృందం, నాట్య మయూరి డాన్స్ అకాడమీకి చెందిన నాగ బండి నవ్య బృందం, హనుమకొండ కు చెందిన హంపి నృత్య కళానిలయ అధ్యాపకురాలు పి జయ శ్రీ రెడ్డి బృందం కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు.

అలాగే హైదరాబాద్ కు చెందిన లాస్య నర్తనం అకాడమీ అన్నపూర్ణ కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి ఆహుతులను అలరించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా సంగీత విద్వాంసులు, సంకీర్తన మ్యూజిక్ అకాడమీ అధ్యాపకులు ఉమ్మడి లక్ష్మణాచార్య వ్యవహరించగా, నగరానికి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు ప్రొఫెసర్ వెనకపల్లి తిరుపతయ్య కార్యక్రమం నిర్వహణలో తమ సహకారాన్ని అందించారు. దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శేషు భారతి, భద్రకాళి దేవస్థానం ప్రధానార్చకులు భద్రకాళి శేషు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# శరన్నవరాత్రుల సందర్భంగా పుస్తకాల పంపిణీ

భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 09 మేజర్ న్యూస్ సూర్య: దేవి శరన్నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని పక్కిర్ గడ్డ లో 7వ రోజు సరస్వతి దేవి అవతారం లో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పిల్లలకు పలక. పాఠ్యపుస్తకాలు. పెన్నులు. సరస్వతి పుత్రులుగా పిల్లలందరికీ మంచి చదువులు చదువుకోవాలని వాళ్ళు ఉన్నతమైన విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలని పుస్తకాలను పలకలను కందుకూరి సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాలిగం రాజు.పక్కిర్ గడ్డ ఆలయ అమ్మవారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి అక్టోబర్ 9 (మేజర్ న్యూస్ సూర్య) : మండల కేంద్రంలోని చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సతీష్ ఫర్టిలైజర్ షాప్ యజమాని సతీష్ గారి తండ్రి అల్లాడి చంద్రమౌళి గారు బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి చంద్రమౌళి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు సతీష్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు సతీష్ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు ఆయన వెంట నాయకులు బిల్లా సుభాష్ రెడ్డి బండారి సదానందం రాజు తదితరులు పాల్గొన్నారు.

## కారణ జన్ముడు కాన్షీరామ్18 వ వర్ధంతి సందర్భంగా దళిత నాయకుల ఘన నివాళులు



వెంకటాపురం అక్టోబర్ 09 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంకారణ జన్ముడు కాన్షీరామ్ 18 వర్ధంతి సందర్భంగా బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో దళిత సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. భారతదేశంలో అనాదిగా చోటుచేసుకున్న సాంఘిక అసమానతలు, అంటరాని తనం, కులపీడన, మాతకర్షణలు,శూద్ర,అతిసూద్రుల పేరున అణచివేత,పేదరికంలో ప్రజలు హింసించబడుతున్న వేళ అనేక వివక్షలకు దారి తీసిన నేపథ్యంలో బానిస విముక్తి నుంచి,అక్షరాస్యత వైపు నడిపిన మహాత్మ జ్యోతిరావు పూలే,చత్రపతి సాహు మహారాజ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,నారాయణ గురు,పెరియార్ లాంటి ఉద్యమకారులందరో చేసిన ఉద్యమాల వల్ల చారిత్రాత్మక మార్పులకు దారితీసింది అని అన్నారు.బహుజన మహాత్ముల బాటలో నడిచిన మరో మహానుభావుడు భారతదేశ చరిత్రలో మరో చారిత్రక మలుపు తిప్పిన గొప్ప నాయకులు మాన్యశ్రీ కాన్షిరామ్ అని తెలిపారు. బహుజన లోకం ఒకటైతే రాజ్యాధికారం అని వార్యమని 1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను,కలలను నిజం చేయడం కోసం బహుజన సమాజ్ పార్టీని స్థాపించి ఒక ఓటు–ఒక నోటు అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రసారం చేశాడని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల కోసం జీవితాంతం పోరాటం చేసి మాయావతి అనే ఒక మహిళను దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ లో ముఖ్యమంత్రి చేసిన ఘనత ఆయనకే దక్కిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత సంఘాల నాయకులు వారి స్వలాభం కోసం కాకుండా దళిత జాతి ప్రయోజనాల కోసం అందరూ కలిసికట్టుగా మహనీయులు చూపించిన మార్గాన్ని అనుసరించి రాజ్యాధికారం సాధించే దిశగా ప్రయాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడారి.ధీరన్, తిప్పనపల్లి.రాంబాబు,వంకాయల. వెంకటేశ్వర్లు, చెన్నం.గోపి,చిట్యాల .చక్రి,యాసం.రమేష్, తోకల.అంజి, చిట్యాల.సాగర్, వేల్పుల.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



చిట్యాల, అక్టోబర్ 9 మేజర్ న్యూస్: మండల కేంద్రము లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బుర్ర మహేష్ గౌడ్ కుటుంబాన్ని బుధవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మహేష్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ లు పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్ట సురేష్, కట్కూరి రాజేందర్, మొలుగురి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి

### గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు

చెన్నారావుపేట అక్టోబర్ 9 (సూర్య మెజర్ న్యూస్): నేడు గురువారం జరిగే సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలకు గ్రామాలలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలోని 30 గ్రామాలలో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు ఫణి కుమార్, నల్ల శ్రీవాణి, అంబటి శ్రీధర్ రాజు, మంగీలాల్, మంజిలాల్, రాధిక, పంచాయతీ కార్యదర్శులు రోడ్లకు ఇరువైపుల మహిళలు బతుకమ్మలను తీసుకెళ్లే ప్రదేశాల వరకు మిరమిట్లు గొలిపే సిరీస్ లైట్లను అమర్చారు. అలాగే బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో, నిమజ్జనం చేసే చెరువు కట్టలు, నీటి కాలువల వద్ద డూమ్ లైట్లు, ఎల్ఈడి లైట్లు, మైక్ సెట్ లను ఏర్పాటు చేశారు.

విద్యుత్ కు అంతరాయం కలిగితే ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు జనరేటర్ల సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశారు. గ్రామాలలోని మహిళలు బతుకమ్మలను తయారు చేయడానికి ఇప్పటికే రంగురంగుల పూలను సేకరించి ఇళ్లలో సిద్ధం చేసుకున్నారు. అంతేకాక నూతన వస్త్రాలు, గాజులు, అలంకరణ వస్తువులను సైతం తీసుకొని వచ్చి బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత వైభోపేతంగా నిర్వహించుకునేందుకు గ్రామాలలోని మహిళలు సన్నద్ధమయ్యారు. అంతేకాక గ్రామాలలోని గ్రామపంచాయతీ సిబ్బందితో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను దగ్గరుండి చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చేరాలు, రంజిత్ కుమార్, రాజ్ కుమార్, రాజు, నిట్టు, వికాస్, శ్యాం ప్రసాద్, శ్యామ్, ఉష, స్వరాజ్యం, ప్రమీల, అనిత, జ్యోతి, మమత, శ్రీనాథ్, నరసింహరాములు, వీరన్న, కృష్ణంరాజు, మహేష్, అవినాష్, రవి, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.









## 35 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 09 మేజర్ న్యూస్ సూర్య: అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ భూపాలపల్లి పోలీసులు పక్కా సమాచారంతో మంగళ వారం రాత్రి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కొంపల్లి క్రాస్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న ఎస్ఐ సుధాకర్ అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనంలో పిడిఎస్ బియ్యం తో అనుమానాస్పదంగా వెళుతున్న వ్యక్తి కనిపించగా అతన్ని విచారించే ప్రయత్నం చేయగా పారిపోతున్న క్రమంలో పట్టుకున్నారు. బియ్యం తరలిస్తున్న వ్యక్తి గణపురం మండలం చెల్పూర్ కు చెందిన కొండపల్లి సురేష్ గా గుర్తించారు. కొంతకాలంగా పిడిఎస్ బియ్యం వ్యాపారం చేస్తున్నట్టుగా అదేవిధంగా కొంపల్లి గ్రామంలో పీడీఎస్ బియ్యం సేకరించి చెల్పూర్ వెళ్తుండగా కొంపల్లి వద్ద అతను పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో పెద్దాపూర్ కు చెందిన ముంజాల రాకేష్ అనే వ్యక్తి తో కలిసి బియ్యం దందా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

## పరేడ్కు ఎన్సిసి సైనిక పాఠశాల విద్యార్థులు



ఖానాపూరం అక్టోబర్ 09,సూర్య మేజర్ న్యూస్: అశోక్ నగర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీలో గత పది రోజులు గా నిర్వహిస్తున్న ఎన్సిసి క్యాంపులో సీనియర్ విభాగం నుండి 20 మరియు జూనియర్ విభాగం నుండి 25 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ క్యాంపులో సీనియర్ విభాగం లో పల్లె మోహన్ 'బెస్ట్ పరడే క్యాండెట్ 'గా మరియు జూనియర్ విభాగం నుండి బి. ప్రశాంత్' బెస్ట్ కల్చరల్ క్యా0డేట్ ' గా సెలెక్ట్ కావడం జరిగింది. ఈ ఇరువురు విద్యార్థులు త్వరలో సికింద్రాబాద్లో నిర్వహించే ఐజీసీ (ఇంటర్ గ్రూప్ క్యాంప్) లో పాల్గొనడం జరుగుతుంది. ఆ క్యాంపులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం నుండి సెలెక్ట్ అయిన విద్యార్థులతో మా విద్యార్థులు పోటీలో పాల్గొనడం జరుగుతుంది. సికింద్రాబాద్ ఐజీసీ లో సెలెక్ట్ అయినట్లయితే నేరుగా ఈ విద్యార్థులు న్యూఢిల్లీలో దేశాధినేతల ముందు నిర్వహించే రిపబ్లిక్ డే పరేడ్లో పాల్గొనే అవకాశాన్ని పొందుతారని తెలియజేస్తున్నాను.సైనిక పాఠశాల ప్రిన్సిపల్ గట్ల సురేందర్ తెలిపారు.



# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రత్యేక కృషి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

### అప్పయ్య పల్లి లో యాదవ కమ్యూనిటీ హాల్, వాటర్ ప్లాంట్ ప్రారంభం

గణపురం అక్టోబర్ 09 మేజర్ న్యూస్ సూర్య:గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని అప్పయ్య పల్లి గ్రామంలో బుధవారంరూ. 4 లక్షలతో మినరల్





వాటర్ ప్లాంట్, 5 లక్షలతో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజులలో గ్రామాలలో సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వెల్తుర్లపల్లి అప్పయ్య పల్లి గ్రామాల మధ్య ఉన్న మోరంచ వాగుపై హై లెవల్ వంతెనకు ప్రతిపాదనలు పంపమని, నిధులు మంజూరు కాగానే పనులను ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర పరామర్శించారు .ఈ కార్యక్రమంలో డి ఈ వెంకటేశ్వర్లు, పి ఆర్ ఏ ఈ నరేష్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి సుధాకర్ రెడ్డి, బోల్లెడ్ల ప్రభాకర్ రెడ్డి, కొడాలి రవీందర్, ఎలకపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## హోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ చైర్స్ అందించిన

### ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

ఏటూరునాగారం అక్టోబర్ 9. మేజర్ న్యూస్ సూర్య : ఎటునాగారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో గత అయిదు రోజులుగా పర్యావరణ పరిరక్షణ అవగాహన పై నిర్వహిస్తున్న హెచ్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా బుధవారం రోజున ములుగు జిల్లా పోలీస్ మరియు ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ తో ఛారిటీ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా పోలీస్ వారు విజయం సాధించారు. ములుగు జిల్లా పోలీస్ తరుపున ముగ్గురు వికలాంగులకు వీల్ చైర్స్ జిల్లా ఎస్ పి డాక్టర్ శబరీష్ పంపిణి చేయటం జరిగింది. ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు దనసరి సూర్య హోప్ సంస్థ కార్యక్రమాలకు 20,000/- రూపాయలు విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలభారిన పడకుండా ఉండడానికి క్రిడాలు ఎంతగానో ఉపయోగపడతాయి అని అన్నారు. హోప్ సంస్థ కార్యక్రమాలు ఎంతో బాగున్నాయి అని మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ . పి శబరీష్ ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దనసరి సూర్య ,జిల్లా పోలీస్ అధికారులు ,హోప్ స్వచ్ఛంధ సంస్థ సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏబిసిడి వర్గీకరణ చేపట్టకపోతే ప్రభుత్వ పతనం తప్పదు

### ఎంఆర్‌పి ఎస్ ఎం ఎస్ పి ఇంచార్జి అంబాల చంద్రమౌళి మాదిగ

### జిల్లా కేంద్రంలో మహా నిరసన ర్యాలీ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 09 మేజర్ న్యూస్:ఏ బి సి డి వర్గీకరణ చేపట్టకపోతే ప్రభుత్వ పతనం తప్పదని ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి ఇంచార్జి అంబాల చంద్రమౌళి మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో బుధవారం అంబేద్కర్ చౌరస్తా నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు కలెక్టర్ ఆఫీస్ గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ ఉద్యమ ఫలితంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఏ బి సి డి వర్గీకరణ చేస్తానని అన్నారని కానీ వర్గీకరణ చేయకముందే ఉద్యోగ నోటిఫికేషన్ ఉద్యోగ నియామకాలు ప్రకటించారని ఇది మరో రకంగా మాదిగలను మోసం చేయడమేనని వర్గీకరణ చేస్తానని మాట ప్రకారం అమలు చేసి తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉండగా మాట తప్పిన ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ నియమకాలను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వర్గీకరణ అయ్యేంతవరకు మందకృష్ణ పిలుపుమేరకు ఆందోళనలు నిరసన పోరాటాలు కొనసాగుతాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ వికేసి పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లాఇంచార్జి అంబాల అనిల్ కుమార్ మద్దతు ప్రకటించారు



పరోక్షంగా ప్రత్యక్షంగా మా మద్దతు ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమం లో జిల్లా సీనియర్ నాయకులు బోల్లి బాబు మాదిగ నాయకులు మారపాక లచ్చయ్య మాదిగ జిల్లా సీనియర్ నోముల శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ ఎం ఎస్ పి నియోజకవర్గం



ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ మహాదేవపూర్ మండల సీనియర్ నాయకులు తూటీ చర్ల దుర్గయ్య మాదిగ టేకుమట్ల మండలం ఇంచార్జి రామ్ చందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ మహాదేవపురం మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ మహా ముత్తారం మండలం అధ్యక్షులు పులియాల రాజయ్య మాదిగ భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు దోర్నాల అబ్బాస్ మాదిగ భూపాలపల్లి మండల నాయకులు చిరుపంగ సంటి మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ మండల సీనియర్ నాయకులు నేర్పటి అశోక్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి మడిపల్లి సుమన్ మాదిగ సీనియర్ నాయకులు జీడి రాజన్న మాదిగ మంద కిరణ్ మాదిగ బోడికల శ్రీకాంత్ మాదిగ మంచినీళ్ళ వైకుంతం మాదిగ కుమ్మరి అనిల్ మాదిగ గణపురం మండల నాయకులు కుక్క ముడి కుమార్ మాదిగ రేగొండ మండల అధ్యక్షులు సిలివేరి సంపత్ మాదిగ గొరికొత్తపల్లి మండల సీనియర్ నాయకులు బట్టు శ్రీనివాస్ మాదిగ మొగుళ్లపల్లి మండల ఇన్చార్జి రేణిగుంట్ల రవి మాదిగ మండల సీనియర్ నాయకులు వంతడుపుల సారంగపాణి మాది చిట్యాల మండలం అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు మాదిగ టేకుమట్ల మండల నాయకులు రేణిగుంట్ల శంకర్ మాదిగ మంద స్వామి మాదిగ కొయ్యల భద్రయ్య మాదిగ బోడికల శ్రీకాంత్ మాదిగ ఓడేడి శంకర్ పెరిక బాబు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై గురి పెట్టాలి

**- ప్రతి ఒక్క సిబ్బంది విధులను**

**బాధ్యతయుతంగా నిర్వర్తించాలి**

**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

**- మరిపెడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ**



మరిపెడ,అక్టోబర్ 09,మేజర్ న్యూస్(సూర్య):ప్రతి ఒక్క సిబ్బంది వారికి కేటాయించిన విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు.బుధవారం జిల్లా ఎస్పీ మరిపెడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు స్టేషన్ రికార్డులను, పరిసరాలను తనిఖీ చేశారు. 5 ఎస్ఇంప్లిమెంటేషన్ విధానాన్ని పరిశీలించారు. యస్.హెచ్.ఒ,సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి సస్పెక్ట్,హిస్టరీ షీటర్ ల కదలికలను చెక్ చేయాలని, యాక్టివ్ గా ఉన్నటువంటి వారందరూ ఎలాంటి కార్యకలాపాలు చేస్తున్నారో చెక్ చేయాలన్నారు. అలవాటుపడిన నేరస్తుల షీట్ ఓపెనింగ్ కోసం ప్రపోజల్స్ పంపాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు. దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న ఎన్.బి.డబ్ల్యు లు త్వరగా ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చూడాలని సూచించారు.సిబ్బంది ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించాలని సూచించారు.తరచూ జరుగుతున్న సైబర్ నేరాల గురించి ఆయా గ్రామాలలో కాలనీలలో,కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా ప్రజను ఉద్యేశించి మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురి అవుతున్నవారిలో అధికంగా విద్యావంతులే ఉంటున్నారు అని,అత్యాశకు పోయి అనవసర లింక్ లు ఓపెన్ చేయకూడదని,ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలను దూరంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాలకు గురైనట్లైతే 1930 లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ https://cybercrime.gov.in నందు కాని ఫిర్యాదు చేయాలన్నారు.ముఖ్యంగా జిల్లాలో డ్రగ్ నిర్మూలనకు జిల్లా పోలీసు శాఖ తరపున ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుంది అని,జిల్లాలో మాదక ద్రవ్యాల ఆనవాళ్లు ఉన్న అక్రమ రవాణా చేసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.సీఐ రాజ్ కుమార్ గౌడ్,ఎస్సై సతీష్ తదితరులు ఉన్నారు.

## వెంకటమల్లు కుటుంబాన్ని

## పరామర్శించిన మదన్ లాల్

**బిజెపి బాధితకుటుంబానికి అండగానిలుస్తుంది...**



నెల్లికుదురుఅక్టోబర్ 9 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నైనాల గ్రామంలోగత కొద్దికాలంలో జరిగినప్రమాదంలోఏర్పుల వెంకట మల్లుతన చేతి వేళ్ళు కోల్పోవడంతోజీవనాధారం లేకతీవ్ర మనస్తాపంతో ఇటివలె మృతి చెందినవెంకటమల్లు కుటుంబాన్నిబీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్ లాల్ బుధవారం పరామర్శించి,బిజెపి మికుటుంబానికి అండగా నిలుస్తుందనిభరోసా కల్పించారు.పరామర్శించిన వారిలోఓ బి సి జిల్లా నాయకులుచట్ల సంతోష్,బిజెపి మండలఉప అధ్యక్షులుతోట రమేష్,తోట సురేష్,చెడుపాక దేవేందర్ తదితరులు ఉన్నారు.

# జువైనల్ హోమ్ ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 9,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని జువైనల్ హోమ్, ఇందిరానగర్, హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడి సెంటర్, ఏబిసి సెంటర్లను బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జువైనల్ హోమ్,లో ఉన్న అనాథ పిల్లలు,ఇంటినుండి పారిపోయినవారు, మాదక ద్రవ్యాలకు బానిసలైన పిల్లలు, చిన్న చిన్న కేసులలో ఉన్న బాల నేరస్తులు (11) మంది పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు.హోమ్ నుండి బయటకు వెళ్లిన తర్వాత సమాజంలో ఎలా ఉండాలి అనే విషయంపై పిల్లలకు అన్ని విధాల చైతన్యపరిచి, వృత్తివిద్య కోర్సులలో శిక్షణ ఇవ్వాలని సూపర్డెంట్ కృష్ణవేణి, సునీల్ బాబును ఆదేశించారు.మున్సిపల్ పరిధి శనిగపురం ఒకటవ వార్డులో ఉన్న (ఏబిసి) ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్, సందర్శించి వివరాలు అడిగితెలుసుకున్నారు.ఇందిరానగర్ లోని హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ కార్యక్రమం పై క్షేత్రస్థాయిలో ప్రజలకు



అవగాహన కల్పించి చైతన్య పరచాలని ఆదేశించారు, శ్యామ్, మ్యామ్ పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడి, ఆశ, ఏఎన్ఎం, ఆరోగ్య సిబ్బంది కలిసి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రవీందర్, సునీల్ బాబు, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# మరణించిన ప్రధానోపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మరిపెడ,అక్టోబర్ 09,మేజర్ న్యూస్(సూర్య):ఇటీవల మరణించిన మరిపెడ ప్రాథమిక పాఠశాల యల్.యఫ్.యల్ ప్రధానోపాధ్యాయులు బానోత్ హరి చిత్రపటానికి పిఆర్టీయూ మరిపెడ మండల శాఖతో కలిసి నివాళి అర్పించి,వారి కుటుంబ సభ్యులకు,పిఆర్టీయూ సంక్షేమ నిధి నుండి లక్ష రూపాయల చెక్కును జిల్లా సంఘ అధ్యక్షులు సంకా బద్రి నారాయణ,ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సంకా బద్రీనారాయణ మాట్లాడుతూ పిఆర్టీయూ రాష్ట్ర సంఘ అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం క్రియాశీల సభ్యులు ఏదైనా కారణం చేత మరణిస్తే వారి కుటుంబాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని తలంపుతో ఏర్పాటు చేసిందే ఈ సంక్షేమ నిధి అని అన్నారు.అనారోగ్యంతో మరణించిన బానోత్ హరి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మన ధైర్యం కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి లింగాల



మహేష్ గౌడ్,మాజీ మండల శాఖ అధ్యక్షులు వెరమరెడ్డి నర్సిరెడ్డి,గుగులోత్.వెంకన్న, మరిపెడ సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ అనంతరావు,సంఘ బాధ్యులు దోమల.లింగయ్య,సునీల్,కరుణాకర్,సరోజ,సృజన,జి.వెంకన్న, గుండ్ల.వెంకన్న,యాదగిరి,రవి,మంగీలాల్,నామా,నగేష్,రాంజీ, వెంకటేశ్వర్లు,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పండుగ రోజు ప్రతి ఇంట్లో సంతోషం ఉండాలి

**-వలబోజు వెంకటేశ్వర్లు సులోచన**

**-వరద బాధితుల కుటుంబాలకుచీరల పంపిణీ**

నెల్లికుదురుఅక్టోబర్ 9 మేజర్ న్యూస్(సూర్య) పండగ రోజు ప్రతి ఇంట్లో సంతోషం ఉండాలని మదనతుర్తి మాజీ సర్పంచ్ వలబోజు వెంకటేశ్వర్లు రాజ సులోచన దంపతులుఅన్నారు.బుధవారం మండలంలోని రావిరాల గ్రామంలో ఇటీవల వర్షాలకుముంపు బారిన పడిన220కుటుంబాలకు మదనతుర్తి మాజీ సర్పంచ్ దంపతులురావిరాల గ్రామంలోనిప్రభుత్వ పాఠశాలలోచీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎదల్ల యాదవ రెడ్డిహాజరై మాట్లాడుతూవిపత్తుకు గురైన కుటుంబాలకు పండగ సమయంలోప్రతి కుటుంబంలో ఆనందం చూడలనుకోవడం హర్షించదగ్గ విషయం అని అన్నారు.వలబోజు దంపతులకు కాంగ్రెస్ పార్టీ తరఫునప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు గొల్లపల్లిప్రభాకర్ గౌడ్,మాజీజెడ్పిటిసి వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులునాగరాజు ,రావిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు బండపల్లి కృష్ణ,మండల కాంగ్రెస్



అధికారప్రతినిధిమట్టవెంకట్ రెడ్డి,జిలకర యాలాద్రి ,వెంకన్న,ముత్యాలు,జనార్ధన్, జగ్జీవన్,మౌలానా,నిదానపల్లి ప్రవీణ్,జగన్,పిట్టల మురళి,జగజీవన్,పయ్యాల బిక్షం,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జ్ఞాన సరస్వతీ దేవి పూజ

### సరస్వతి దేవి అవతారంలో

### భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత



కేసముద్రం, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ (సూర్య): దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ కేసముద్రం ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీ సాయిబాబా మందిరంలో నిర్వహిస్తున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగగా సప్తమ రోజైన బుధవారం దుర్గామాత శ్రీ సరస్వతీ దేవి అవతారంలో దర్శనమివ్వగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన యాగ్నికులు సౌమిత్రి హేమంత్ కుమార్ ఆచార్యులు,సముద్రాల సాకేత్ స్వామి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం సహస్ర కుంకుమార్చన,పిల్లలచే సరస్వతి దేవీ ఆరాధన, పంచామృతములతో అభిషేకం తదితర కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు. సాయంత్రం నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వోలం శ్రీనివాస్,తేరాల శ్రీనివాస్, తేరాల వీరభద్రం,తేరాల శ్యాం కుమార్,వోలం బుచ్చి లింగం,వోలం చంద్రశేఖర్, నాగనబోయిన వెంకటేశ్వర్లు, రావుల రమేష్, రేణికుంట్ల శ్రీకర్,వెలిశాల కమల్, అడప మురళి, చింటు, రవితో పాటు పలువురు మహిళా మణులు, పిల్లలు,భక్తులు పాల్గొన్నారు.ద

## బంగ్లాపల్లి లో... ఆ ముగ్గురు..?

### డి ఎస్సీ ఫలితాల్లో మెరిసిన అభ్యర్థులు...







మొగుళ్ల పల్లి అక్టోబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య ) ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు అభ్యర్థులు ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో సెలెక్ట్ కావడంతో ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని బంగ్లా పల్లి గ్రామానికి చెందిన ఉప్పుల రవికుమార్, బొల్లం సుమన్, షాపురపు శ్రీధర్ లు డీఎస్సీలో ఒకేసారి సెలెక్ట్ కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగం సంపాదించాలని లక్ష్యంతో కష్టపడి ఎదురుచూసిన వీరికి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించడం అందులో సత్తా చాటి వారి తల్లిదండ్రులతో పాటు, గ్రామానికి పేరు తేవడం అభివర్ణించ దదా యమన్నారు. గ్రామంలోని యువకులు వీరిని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదువుతూ ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు తీసుకునేందుకు హైదరాబాద్ కి వెళ్ళిన వీరిని ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

### ఆటపాటలతో అలరించిన మహిళ ఉద్యోగులు..

### మహిళా ఉద్యోగులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

### తెలిపిన ఎంపీడీవో ఆంజనేయులు...

పరకాల రూరల్ అక్టోబర్ 9 మేజర్ న్యూస్: పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది . మండల పరిషత్ కార్యాలయ మహిళా సిబ్బంది తో పాటు మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఏ.యన్.యం.లు ఆశాలు, మహిళా సంఘాల ప్రతినిధులు సీఏ లు బతుకమ్మ ఆటా పాటలతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ స్వాతి, మండల వైద్యాధికారి డాక్టర్ స్వాతి, కార్యాలయ సూపరిండెంట్ సిహెచ్ శైలశ్రీ,, మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, ఏ.పి.ఓ ఇందిర , ఏపియం క్రాంతి పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు వివిధ కార్యాలయ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారుమహిళా ఉద్యోగులు బతుకమ్మలను అందంగా తయారుచేసిన వారికి మరియు పాటలు పాడిన వారికి బహుమతులు ప్రధాన చేయడం జరిగింది.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





వరంగల్ ప్రతినిధి అక్టోబర్9 మేజర్ న్యూస్(సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామం లో 50 లక్షల రూపాయల వ్యయంతో సి. సి రోడ్డు,డ్రైనేజీల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం కోసం ఎన్ని ఆటంకాలు ఎదురైనా 80 ఫీట్ల రోడ్డును వేయిస్తానని అన్నారు.రోడ్డు మార్గంలో ఇండ్లు కోలిపోతున్న వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని తెలిపారు.ఎవరు అధైర్య పడవద్దని,ప్రతి ఒక్కరిని ఆదుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుంది అన్నారు.అలాగే ఇల్లు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం 3500 ఇండ్లు కేటాయించగా సిఎం రేవంత్ రెడ్డి ని నా నియోజకవర్గం దళిత నియోజకవర్గం అని చెప్పి 5000 వేల ఇండ్ల మంజూరు చేయాలని అని కోరానని తెలిపారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా దయల్ యువర్ ఎమ్మెల్యే టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య ను తెలియజేస్తే పరిష్కరిస్తామని అన్నారు.

అనంతరం దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను శీభరాణి - అనిల్ కుమార్,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు

### -మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి వి రాజేశ్వర్

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 09, మేజర్ న్యూస్ (సూర్య):- హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో బుధవారం మహబూబాబాద్ జిల్లాకు సంబంధించిన ఎస్సీ 2024 వివిధ కేటగిర్లు సంబంధించిన సెలెక్ట్ అయిన అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ జిల్లా విద్యాశాఖ అధికారి వి రాజేశ్వర్ నియామక పత్రాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ సిబ్బంది సూపరింటెండెంట్ ఉమామహేశ్వరరావు. ఏ సి జి ఈ మందుల శ్రీరాములుహా కోఆర్డినేటర్ పూర్ణచందర్ ఆజాద్ చంద్రశేఖర్ సుధాకర్. సతీష్ సదయహొముజాయుద్దీన్. శ్రీకాంత్ పీడీలు చాంప్లా నాయక్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

### -సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న




తొర్రూర్ అక్టోబర్09 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 6 గ్యారంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీలో అనేక మంది రైతులను ఇబ్బంది గురి చేస్తున్నారని, హామీలను ప్రభుత్వం ఆశ చూపి ఎన్నికల్లో లబ్ధి పొంది 2, లక్షల రెండు లక్షల బ్యాంకు రుణమాఫీ మాఫీ కాలేదు జూన్ సమయంలో రైతులకు రైతు భరోసా సాయాన్ని మొండిసే చూపిన ప్రభుత్వంఅదేవిధంగా జూన్ జూలై కాలంలో రైతులు పెట్టుబడి సాయం చెందక ప్రభుత్వం మోసపూరితంగా చేసిందని గ్రామీణ ప్రాంతం రైతులు దుయ్యపడ్డారుప పెన్షన్ 6000 వికలాంగులకు ఇస్తానని 4000 వృద్ధులకు ఇస్తానని పూసే లేదు అదేఊసే లేదు అదే విధంగా నేటి వరకు రైతు భరోసా కొద్ది రోజుల్లో పంట కాలము వచ్చేసింది నేటి వరకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయబోగా గృహిణిలో ఉంటున్నమహిళలకు 2500 ఇస్తానని మహిళలను మభ్య పెట్టడం జరిగిందిఇవి ఆశ చూపి ప్రజలను మభ్య పెట్టడం జరిగింది అదేవిధంగా గత రవి కాలంలో 500 రూపాయలు కింటాకు బోనస్ వాగ్దానం చేసి ఎండాకాలం పంటను దాటవేసింది ఇప్పుడు వ్యవసాయ శాఖ మంత్రి ఈ సీజన్ కాలంలో బోనస్ అందజేస్తామని ప్రకటన మీద ప్రకటనలు చేస్తున్నారు దీని విషయంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న మండిపడ్డారు ఎన్నికల ముందు జనాన్ని మభ్యపెట్టి దాటవేసిన పరిస్థితి రైతులు అనేకమంది రోడ్ల మీదికి రావడం జరిగింది ఇదే పరిస్థితి ఉంటే ప్రజా ఉద్యమాలు తీవ్రం చేస్తూ రైతాంగాన్ని ప్రజా ఉద్యమాల్లో ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసే పరిస్థితికి వచ్చేసింది ఇప్పటికైనా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులను అర్థం చేసుకొని ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ప్రజలు చూపిస్తారని చెప్పి తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో లింగాల లింగ చారి వల్లపు చిన్న సాయిలు బొంతు దేవేందర్ శ్రీకాంత్ యాకన్న తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## డివిజన్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి



మరిపెడ,అక్టోబరు 09,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ డివిజన్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కాలం శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరిపెడ ఏడిఏ విజయ్ చంద్ర సమక్షంలో బుధవారం జరిగిన కమిటీ ఎన్నికల్లో శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా రవి, ఉపాధ్యక్షుడిగా రవీందర్ సహాయ కార్యదర్శిగా రవీందర్ రెడ్డి,సభ్యులుగా జడల సురేందర్,హరీష్, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కాలం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

# దేవునూర్ గుట్టలను కలుపుకొని ధర్మసాగర్ ను ఈకోటూరిజం గా చేస్తా






### -మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

ధర్మసాగర్ అక్టోబర్, 9 ( మేజర్ న్యూస్)బీ దేవునూర్ గుట్టలను కలుపుకొని ధర్మసాగర్ ని ఈ కో టూరిజం గా మార్చి చూపెడతానని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ధర్మసాగర్ రిజర్వాయర్ లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లికి, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్య సంపద పెంచాలని తద్వారా మత్స్య కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జలాశయాలో నీరు సమృద్ధిగా ఉండడం వల్ల చేప పిల్లల పెంపకానికి అనువైన వాతావరణం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపలను దిగుమతి స్థాయి నుండి ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం శుభ పరిణామం పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జలాశయాలలో 45కోట్ల చేప పిల్లల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేసిందని అందుకోసం 52కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మిక సంఘాలలో సభ్యులైన ప్రతీ ఒక్కరికి 5లక్షల ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. దేవాదుల ప్రాజెక్టులో మొట్టమొదటి రిజర్వాయర్ ధర్మసాగర్ రిజర్వాయర్ అని తెలిపారు. ధర్మసాగర్ రిజర్వాయర్ సాగు నీటితో పాటు త్రాగు నీటిని కూడా అందిస్తుందని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎవరెన్ని విమర్శలు చేసినా దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించినట్లు తెలిపారు.

2ఏళ్లలో దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. త్వరలోనే నక్కల తూము ద్వారా ధర్మసాగర్ రైతులకు సాగు నీరు అందిస్తామని అన్నారు. ప్రకృతి అందాలతో కూడిన ధర్మసాగర్ రిజర్వాయర్ మరియు దేవునూర్ గుట్టలను కలిపి ఎకో టూరిజం ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. రిజర్వాయర్ కు నాలుగు వైపులా ఉన్న కాల్వల ద్వారా చేపలు వెళ్ళిపోకుండా ఉండడానికి అవసరమైన ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. చేపల మార్కెట్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని వెంటనే గుర్తించాలని స్థానిక ఎమ్మార్వో కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సదానందం, ఎంపిడివో అనిల్ కుమార్, మత్స్య శాఖ అధికారులు, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు సుధాకర్, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ముదిరాజ్ కులస్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆదర్శపాఠశాలవిద్యార్థులు ఉపాధ్యాయులకు ఘనమైన వీడ్కోలు





నెల్లికుదురు అక్టోబర్ 9 మేజర్ న్యూస్(సూర్య) మండలకేంద్రంలోని ఆదర్శపాఠశాల కళాశాలలో 2020, 21, 22, 23,సంవత్సరాలు పదవ తరగతి విద్యార్థులు2022 23 24 సంవత్సరాలుఇంటర్ విద్యార్థులుబుధవారం మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్స్ లోఇటీవల బదిలీపై వెళ్లినఉపాధ్యాయులకువిద్యార్థులఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు వీడుకోలు కార్యక్రమంలో ఆటలు పాటలు భావాలు వ్యక్తపరచ కార్యక్రమాలు పోటీలు నిర్వహించారు. అనంతరంబదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్ డాక్టర్ కోమటిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూపాఠశాల నుంచి కళాశాల నుంచిమాత్రమే బయటికి వెళ్తాముకానీ మీరు మాతో పంచుకున్న జ్ఞాపకాలు ఎప్పటికీ మిగిలి పోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలోఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు -అడుపు మహేష్



కాశిబుగ్గ 09 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ మండలం తాసిల్దార్ ఇక్బాల్ మంగళవారం రోజున వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు ఆదేశాల అనుసారంగా వరంగల్ 14వ డివిజన్ ఎస్సార్ నగర్ బతుకమ్మ ఆట స్థలం పరిశీలన కోసం వచ్చిన ఎమ్మార్వో ఇక్బాల్ పై బిఆర్ఎస్ నేతలు రాజశేఖర్ ఆయన తోపాటు కొందరు హైడ్రా విషయంలో ఇల్లులు కూల్చి వేస్తారని దుష్ప్రర ప్రచారం చేసి ప్రజల్ని రెచ్చగొట్టి ఎమ్మార్వో ఇక్బాల్ పై దాడికి ప్రయత్నం చేశారు.ఇట్టి విషయంలో భాగంగా ఏనుమాముల వ్యవసాయం మార్కెట్ ఆవరణలో బుధవారం మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడప మహేష్ మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నేత వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక సందర్భంలో మాట్లాడుతూ వరంగల్ లో ఎస్సార్ నగర్ వెళ్లిన ఎమ్మార్వోను హైడ్రా విషయంలో కొట్టారని చెప్పడం సిగ్గుచేటు అని ఇది బిఆర్ఎస్ నేతల కుట్ర అనే రకంగా రాజకీయం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయాక మతిస్థిమితం లేక బురద జల్లడం సిగ్గుచేటున్న అని మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సౌరం అభిలాష్ తీవ్రంగా ఖండించారు బిఆర్ఎస్ పార్టీ ఎన్ని సోషల్ మీడియాలో పెట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎల్లవేళలా అండదండగా నిలుస్తుందని అన్నారు.

## మహబూబాబాద్ డిపో లో ఉద్యోగుల బతుకమ్మ సంబరాలు





మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 09, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ డిపో ఆవరణలో బతుకమ్మ సంబరాలు జరిగినాయి ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలు చేసి భక్తిశ్రద్ధలతో బతుకమ్మలు పేర్చి పూజలు చేసి కోలాటాలతో ,నృత్యాలతో, బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా డిపోలో చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ (ఎఫ్) రుక్మిణి , గోపి శ్రీనివాస్,రాఘవేంద్ర, పాపి రెడ్డి , ఏడీసీలు, సెక్యూరిటీ ఇన్చార్జి సత్యనారాయణ , సెక్యూరిటీ సిబ్బంది ,మహిళా ఉద్యోగస్తులు మరియు డిపో సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## పదోన్నతి పొందిన పూర్వ విద్యార్థులకు సత్కారం





కాశిబుగ్గ 09 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య)హన్మకొండలో ప్రముఖ జె ఎల్ మ్ కోచింగ్ సెంటర్ ఇన్స్పైర్ ఇండియా అకాడమీ స్థాపించి 5 సంవత్సరాలు అవుతోంది. డైరక్టర్ ప్రశాంత్ వర్మ సారథ్యం లో నిర్వహించబడుతున్న ఈ కోచింగ్ సెంటర్ నేటికీ విజయవంతంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. అందులో భాగంగానే బుధవారం హరిత కాకతీయ లో 5 వ వార్షికోత్సవ దినోత్సవంతో పాటు, ఇన్స్పైర్ ఇండియా అకాడమీ కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకొని జె ఎల్ ఏం గా ఉద్యోగం సాధించి, ఎ ఎల్ ఏం గా పదోన్నతి పొందిన ముప్పై మంది ఉద్యోగస్తులను అభినందిస్తూ సన్మానించడం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరు అయినా ఎ ఎల్ ఏం లు వారి వారి అనుభవాలను పంచుకోవడం జరిగింది.అనంతరండైరక్టర్ మాట్లాడుతూ నేను పదమూడు యేండ్ల నుండి సుధీర్ఘ శిక్షణ అనుభవం కలిగి ఉన్న, సాధారణ ఐటిఐ విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలంటే ఇవ్వడం కష్టం, ఎందుకంటే వాళ్ళు కాలేజ్ లో ఉండే పరిస్థితులు అలా ఉంటాయి. అయినా నా అనుభవంతో నాకున్న టీచింగ్ స్కిల్ తో వారిని ఉదయం నుండి సాయంత్రం వరకు సిలబస్ చెప్పా, వారికి ఈ సొసైటీలో చదవడం వల్ల ఉపయోగం, జాబ్ సాధిస్తే వచ్చే గౌరవం గురించి నేర్పించడం తద్వారా వాళ్ళు కుదురుగా ఉండి చెప్పింది విని పరీక్ష రాసి ఉద్యోగం సాధించారు. ఇప్పటి వరకు దాదాపు మిగితా కోచింగ్ సెంటర్ల కంటే మన దగ్గర సక్సెస్ రేట్ 70% శాతం ఉంది. అంటే ప్రతి పది మందిలో ఏడుగురికి జాబ్ వచ్చేలా శిక్షణ ఇచ్చాం. ఇంకా ముందు ఎలాంటి కాంపిటేట్ పరీక్షలు ఉన్న ప్రస్తుత పోటీ ప్రపంచనికి అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తాం. ఈ ఐదు సంవత్సరాల్లో కూడా ఎంతో మంది విద్యార్థులకు ఆయా శాఖల్లో అనగా టీజీఎన్ పిడిసిఎల్,టీజీ ఎస్పీడీసీఎల్, ట్రాన్స్కో మరియు జెన్కో లలో ఉద్యోగం సాధించారు. ఇలా ఎన్నో సక్సెస్ సందర్భాలను మా ఇన్స్పైర్ ఇండియా అకాడమీ కలిగి ఉంది. ఇలాంటి గొప్ప గొప్ప విజయాలు మా అకాడమీ సొంతం. కావున రాబోయే నోటిఫికేషన్ కి ప్రిపేర్ అవబోయే విద్యార్థులు సరైన కోచింగ్ సెంటర్లను ఎంచుకోవాలన్నారు.

## అగ్నిమాపక శాఖ అధికారికి వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 09, మేజర్ న్యూస్ (సూర్య):- మహబూబాబాద్ కేంద్రంలో కాలం చెల్లిన, మురాయిస్తున్న ఏపీ 28 వై 9473 ఫైర్ ఇంజన్ వాహనం స్థానంలో తక్షణమే కొత్త ఫైర్ ఇంజన్ ను జిల్లా కేంద్రంలో కొనుగోలు చేసి అందుబాటులోకి తేవాలని ,అక్టోబర్ 8న జిల్లా కేంద్రంలో అగ్నిమాపక శాఖ నివారణ చోట్లో భాగంగా జరిగిన ఘటనలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజన్ సరిగా పని లేకపోవడంతో ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని కోరుతూ బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక శాఖ జిల్లా అధికారికి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో కంకర బోర్డ్ లోని ఎస్ వి అపార్ట్మెంట్ 303 నెంబర్ గల ఫ్లాట్ లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన సందర్భంగా సమాచారం ఇవ్వగానే సకాలంలో ఫైర్ ఇంజన్ వాహనం ఏపీ 28 వై 9473 వచ్చినప్పటికీ అది పని చేయకపోవడంతో ప్రత్యామ్నాయంగా మరిపెడ నుండి మరొక ఫైర్ ఇంజన్ వచ్చే సమయం వరకు స్థానిక అపార్ట్మెంట్ వాసులు అక్కడ పరిసర యువకులు మంటలను చల్లార్చి ప్రయత్నం చేయడం జరిగిందన్నారు, జరిగిన ఘటనపై ఆరా తీస్తే గత ఆగస్టు 2024 లోనే ఎక్స్పైరీ డేట్ కాలం చెల్లిన ఫైర్ ఇంజన్ వాహనంగా తెలియ వచ్చింది ఇలాంటి వాహనంతో మంటలార్పడానికి ప్రయత్నిస్తే వచ్చే ఫైర్ సిబ్బందితోపాటు అందరికీ అన్ని విధాల ఏదైనా అగ్ని ప్రమాద ఘటన జరిగినప్పుడు మరింత నష్టం జరిగే ప్రమాదం ఉన్నదని అన్నారు, జిల్లా కేంద్రంలో అపార్ట్మెంట్స్ హాస్పిటల్స్ మాల్స్ గృహాలు ఉన్నాయని ఇది ఉండే చోట ఫైర్ ఇంజన్లు కొత్తవి ఉండే విధంగా , ఇప్పటికీ అందుబాటులో ఉండే విధంగా జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు, కానీ నిన్నటి ఘటనలో అగ్ని అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజన్ వాహనాల స్థితితోపాటు నిర్వాహక లోపాల వలన ఘటన పెద్దదిగా జరిగిందని ఇది స్పష్టంగా బయటపడిందని ఇకనైనా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఇలాంటి దుస్థితి తలెత్తకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకొని కొత్త ఫైర్ ఇంజన్ వాహనాలు కొనుగోలు చేయాలని నిరంతర పర్యవేక్షణ నిర్వాహణ విషయాల పట్ల తగిన ప్రణాళిక కార్యాచరణ నిరంతర చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారిని బి అజయ్ సారథి రెడ్డి కోరారు. స్పందించిన డిఎఫ్ఓ శ్రీనాథ్ అసిస్టెంట్ డిఎఫ్ఓ నాగేశ్వరరావు స్పందించిన జిల్లా అధికారులు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు రాకుండా పై అధికారులకు తెలియజేసి కొత్త ఫైర్ ఇంజన్ వాహనం తెచ్చేందుకు కృషి చేస్తామని భవిష్యత్తులో నిన్నటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న ఎండి మెహమూద్ గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ పుల్లకండం రమేష్ పాల్గొన్నారు

# బాధ్యతావహితంగా వ్యాపారం చేయాలి

**- బిల్ బుక్ లేకుండా వ్యాపారం చేయడం చట్టారీత్యా నేరం**
**- ప్రతివారం అధికారులు ఫైల్స్ తనిఖీ**
**- రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు విక్రయించాలి**
**- ఓ ఫామ్ తప్పనిసరి**
**- జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**
**- ఫర్టిలైజర్ షాపులు స్టాక్ బోర్డు తప్పనిసరి**
**- వ్యవసాయ అధికారులు సూచించిన ఫెస్టిసైడ్స్ విక్రయించాలి- ఏడీఏ విజయ్ చంద్ర**





మరిపెడ,అక్టోబరు 09,మేజర్ న్యూస్(సూర్య):రైతులకు అన్ని రకాల ఫెస్టిసైడ్స్ అందుబాటులో ఉంచాలని, ప్రతి షాపు ఎదుట స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని,బిల్ బిల్లు లేకుండా వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరమని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు.బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపుల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విత్తనాలు,వారికి ఉపయోగకరంగా ఉండే ఫెర్టిసైడ్స్ అందుబాటులో ఉంచాలని,రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని వచ్చి కొనుగోలు చేయాలన్నారు.అధిక ధరలకు విక్రయాలు చేస్తే శాఖా పరంగా చర్యలు ఉంటాయన్నారు.వ్యవసాయ అధికారులు సూచించిన ఎరువులు మాత్రమే వాడాలని,ప్రతి వారం అధికారులు షాపులను తనిఖీ చేస్తారన్నారు.తనిఖీ చేసే క్రమంలో యజమాన్యులు తప్పకుండా అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ డివిజన్ ఏడిఏ విజయ్ చంద్ర మరిపెడ అసోసియేషన్ అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఉప్పల కృష్ణ,జనరల్ సెక్రెటరీ హరీష్, కోశాధికారి సురేందర్, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు,ఏడు మండలాల ఏవో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన టేకు కర్ర స్వాధీనం



ఇనుగుర్తి, అక్టోబర్ 09, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో ఓ ఇంటి పరిసరాల ప్రాంతంలో అక్రమంగా నిలువచేసిన టేకు దుంగలను బుధవారం ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకొని ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రామారావు,బీట్ ఆఫీసర్లు యాకూబ్,జనార్దన్ పాల్గొన్నారు.

# సకల సౌభాగ్యాలు అందించే సిరుల వల్లి కనకదుర్గమ్మ









మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 09, మేజర్ న్యూస్(సూర్య):నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తిశ్రద్ధలతో చిన్న పెద్ద తేడా లేకుండా ఒకవైపు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకుంటూ మరోవైపు ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారి నిత్య స్తోత్రాలు చదువుతూ దుర్గమును తలుచుకుంటున్నారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మానుకోట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు అంబరాన్ని అంటుతున్నాయి ఇందులో భాగంగా బుధవారం అమ్మవారి భక్తులకు సరస్వతీ దేవి అలంకరణ దర్శనం ఇచ్చారు అర్చకులచే మూలవిరాట్ కు సర్వాంగ సుందరంగా అభిషేకాలు నిర్వహించి శాస్త్రుప్తంగా చండీ హెూమం నిర్వహించి అనంతరం ఒకటో సంవత్సరం నుండి 10 సంవత్సరాల లోపు బాలికలకు సాంప్రదాయబద్ధంగా కుమారి పూజలు నిర్వహించారు 10 మంది చిన్నారులు నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని ఏ విధంగా అలంకరిస్తారో చిన్నారులు అమ్మవారి రూపంలో కుమారి పూజలు అందుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సరస్వతి కటాక్షం పొందాలంటే ప్రతి ఒక్కరు అనునిత్యం క్రమం తప్పకుండా చిన్నారులకు తల్లిదండ్రులు కచ్చితంగా సరస్వతి శ్లోకాలు చదివించాలని ఆ అమ్మవారి దయతో చిన్నారుల కు కరుణాకటాక్షా లభిస్తాయని ఆయన అన్నారు అలాగే దుర్గమ్మకు మహిళా మణులచే నవధాన్యాలతో చక్కటి అలంకరణ చేయగా ప్రకృతి నుండి లభ్యమైన ఈ నవధాన్యాలతో అమ్మవారి శ్రీ చక్రం రూపాన్ని వేయగా చూపరులను ఆకర్షించుకుంది ఈ వేడుకల్లో ఆలయ మరియు వాసవి దేవాలయ కమిటీ బాధ్యులు చౌడవరపు మోహన్ రావు, ఇమ్మడి రవి, శ్రీరంగం కిషోర్, కనుమర్లపూడి వెంకటేశ్వర్లు, వేమిశెట్టి మధుసూదన్, చీదర విజయ్ గుప్తా ,గెల్లి మురళి,శ్రీరాం రమణ తదితరులు పాల్గొన్నారు

## సకల సౌభాగ్యాలు అందించే సిరుల వల్లి కనకదుర్గమ్మ అని భక్తులు విశ్వసిస్తుంటారు.







మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 09, మేజర్ న్యూస్(సూర్య):నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తిశ్రద్ధలతో చిన్న పెద్ద తేడా లేకుండా ఒకవైపు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకుంటూ మరోవైపు ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారి నిత్య స్తోత్రాలు చదువుతూ దుర్గమును తలుచుకుంటున్నారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మానుకోట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు అంబరాన్ని అంటుతున్నాయి ఇందులో భాగంగా బుధవారం అమ్మవారి భక్తులకు సరస్వతీ దేవి అలంకరణ దర్శనం ఇచ్చారు అర్చకులచే మూలవిరాట్ కు సర్వాంగ సుందరంగా అభిషేకాలు నిర్వహించి శాస్త్రుప్తంగా చండీ హెూమం నిర్వహించి అనంతరం ఒకటో సంవత్సరం నుండి 10 సంవత్సరాల లోపు బాలికలకు సాంప్రదాయబద్ధంగా కుమారి పూజలు నిర్వహించారు 10 మంది చిన్నారులు నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని ఏ విధంగా అలంకరిస్తారో చిన్నారులు అమ్మవారి రూపంలో కుమారి పూజలు అందుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సరస్వతి కటాక్షం పొందాలంటే ప్రతి ఒక్కరు అనునిత్యం క్రమం తప్పకుండా చిన్నారులకు తల్లిదండ్రులు కచ్చితంగా సరస్వతి శ్లోకాలు చదివించాలని ఆ అమ్మవారి దయతో చిన్నారుల కు కరుణాకటాక్షా లభిస్తాయని ఆయన అన్నారు అలాగే దుర్గమ్మకు మహిళా మణులచే నవధాన్యాలతో చక్కటి అలంకరణ చేయగా ప్రకృతి నుండి లభ్యమైన ఈ నవధాన్యాలతో అమ్మవారి శ్రీ చక్రం రూపాన్ని వేయగా చూపరులను ఆకర్షించుకుంది ఈ వేడుకల్లో ఆలయ మరియు వాసవి దేవాలయ కమిటీ బాధ్యులు చౌడవరపు మోహన్ రావు, ఇమ్మడి రవి, శ్రీరంగం కిషోర్, కనుమర్లపూడి వెంకటేశ్వర్లు, వేమిశెట్టి మధుసూదన్, చీదర విజయ్ గుప్తా ,గెల్లి మురళి,శ్రీరాం రమణ తదితరులు పాల్గొన్నారు